# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

05.01.2026


## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ని కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ని గజ్వేల్ లోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద తో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ని వారి నివాసంలో పూల బోకె ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**- దాదాపు 100 మందితో కార్యకర్తలతో కలిసి పార్టీలో చేరిన సింగం ప్రసాద్ కు బిఆర్ఎస్ కండువా కప్పిన చల్మెడ- బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్నారై సింగం ప్రసాద్ దాదాపు 100 మందితో ఆదివారం మల్కపేట గ్రామంలోని చల్మెడ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు గారి సమక్షంలో ఆయన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సింగం ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ అని... మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని కెసిఆర్ గారి, కేటీఆర్ సారథ్యంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు గారితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని విశ్వసించి... పార్టీలోకి చేరానని తెలిపారు. వారి వెంట ఆయనతో పాటు 100 మంది కార్యకర్తలు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ పటిష్టత్వానికి తమ వంతు కృషి చేస్తామని, రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని వారు తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త...**

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఆదివారం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. మల్కపేట గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తాను చాలా రోజుల నుండి ఉన్నానని.. కానీ అభివృద్ధి మాత్రం కేసీఆర్ తోనే సాధ్యమాన్ని.. అలాగే నియోజకవర్గ అభివృద్ధి చల్మెడ లక్ష్మనరసింహారావు గారితోనే జరుగుతుందని తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నానని తెలిపారు.ఈ సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









## ఏరో నగర్ కాలనీలో అభివృద్ధికి హామీ ఇచ్చిన కోలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 277డివిజన్ మహాదేవపురం పరిధిలోని ఏరో నగర్ కాలనీ వాసులు కాలనీ అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ ప్రాంతంలో రోడ్లు, తాగునీరు, పార్క్, కరెంట్ ట్రాన్స్ఫార్మర్, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన హన్మంత్ రెడ్డి గారు సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ తిరుపతి రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో డివిజన్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో జలముదుకులు, నీటి నిల్వ సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు.ఈ పనులు పూర్తయిన తర్వాత డ్రైనేజ్ సమస్యలు, వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితులు గణనీయంగా తగ్గి, ప్రాంత ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అధికారులు మరియు కాంట్రాక్టర్లు నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, ద్వారంపూడి నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో పలువురు కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హన్మంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ చేరికలు స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయి.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగి రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ తులసి, అర్చన, భాస్కర్ రెడ్డి,హరికిరణ్,కరణ్ రాజు చారి, చందు, రాహుల్, బాలాజీ, జగదీష్, కొమరయ్య, ఆటో రవి, సలోమీ,మౌలాలి, శ్రీనివాస్, కృష్ణ,శంకర్, వినోద్, అశ్విన్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పండుగలో మన సంస్కృతి ఉంటుంది - జ్యోతి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శేరిలింగం పల్లి నియోజక వర్గం శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలకి ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు లిరంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ లి హాజరయ్యారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులు చాలా బాగున్నాయి అని అన్నారు మన పండుగలు దేశ ఔన్నత్యాన్ని చూపిస్తాయని అన్నారు ప్రతి పండుగలో మన సంస్కృతి ఉందని మనం జరుపుకునే ప్రతి పండగకు ఒక విశేషం ఉంటుందని అన్నారు అందులో సంక్రాంతి కూడా ఒకటి అని చెప్పుకొచ్చారు... ఇందులో భాగంగా అత్యుత్తమ స్థాయిలో ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు... ఈ కార్యక్రమంలో వీరితోపాటు తదితర నాయకులు నాయకురాళ్ళు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్కే కళాశాల రజతోత్సవ సన్నాహక సమావేశము





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్థానిక ఆర్కె (రామకృష్ణ) డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్థాపించబడి వచ్చే ఏడాదికి 25 సంవత్సరాలు అవుతున్న తరుణంలో కళాశాల యాజమాన్యం మరియు వ్యవస్థాపకులు ఆర్కే కళాశాల సిల్వర్ జూబ్లీ 2026 లో భాగంగా నేడు, కళాశాల ప్రారంభించిన నాటి నుండి ఇప్పుడు పని చేస్తున్న ప్రిన్సిపాల్ వరకు మరియు అడ్మినిస్ట్రేషన్ టీం అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అడ్వైజర్స్ గవర్నమెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ సర్, రామకృష్ణ సర్ ,కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్కే కళాశాల స్థాపించి 25 సంవత్సరంలోకి చేసుకుంటున్న ఈ శుభ సమయంలో కళాశాల స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు పని చేసినటువంటి ప్రిన్సిపాల్ ని అధ్యాపకులని మరియు అడ్మిన్ టీం ని ఈ వేడుకకి రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించినటువంటి ఈ కళాశాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలని ఎంతోమంది విద్యార్థులను ఉన్నత రంగాలలో స్థిరపడేలా చేసినటువంటి ఈ కళాశాలకి అందరూ తమ వంతు కృషి చేయాలనిఇంకా ఎంతోమంది విద్యార్థులలో చైతన్యం నింపడానికి ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ఒక కమిటీని మరియు అలుమ్ని అసోసిషియేషన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఆర్కే కళాశాల వ్యవస్థాపకులను మరియు ప్రిన్సిపాల్స్ ని అంతేగాక ఉత్తమ విద్య అందించినటువంటి అధ్యాపకులని సన్మానించి వారికి గిఫ్ట్ ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మరియు చైర్మన్ భాస్కర రావు, గవర్నమెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ విద్యాసాగర్, జనార్ధన్ రావు, కళాశాల వ్యవస్థాపకులు రామకృష్ణ ఆమవ ఆమేటి రమేష్, సనత్ కుమార్ శర్మ , రాజేందర్ , శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ , ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుందాం...
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుది
- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**04/01/2026**

ఈరోజు షాద్ నగర్ పట్టణంలో అధ్యక్షులు హరి భూషణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, చెంది మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ**

భారతీయ జనతా పార్టీ అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీ బిజెపి అని అన్నారు.మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రాయాస్ లక్ష్యం తో పని చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ అనేక సమస్యలకు పరిష్కారం చేసి చూపించారని అన్నారు .ఆటవికముగా ఉన్న త్రిబుల్ తలాక్ ను రద్దు చేసి ముస్లిం మహిళలకు అండగా నిలిచారని, అదేవిదంగా కోట్లది ప్రజల ఆకాంక్ష అయోధ్యలో రామ మందిర నిర్మాణం ,చీ=జ లాంటి చట్టం చేసి దేశ భద్రతకు ఉన్న ముప్పును కాపాడారని అన్నారు.ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుక వెళ్ళాలని అన్నారు .అదే విదంగా తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలని పూర్తిగా మోసం చేసిందని,ఇటీవల అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా ప్రజలను మోసం చేసిందని,ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు.మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని అన్నారు.సంస్థా గతముగా బీజేపీ ని భలోపేతం చేసుకుంటూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి బల పరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సందర్బంగా

**అందే బాబయ్య మాట్లాడుతూ**



దేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం మోడీ గారు ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ మోసలని ప్రజల ముందు ఎండ గట్టాలని అన్నారు.మున్సిపాలిటీ ల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ సందర్బంగా

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ**

పేద ప్రజల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ గారు అనేక సంక్షమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలను పూర్తిగా మోసం చేసిందని అన్నారు.కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమం లో చెట్ల వెంకటేష్, ఋషికేష్,గజ్జల ప్రవీణ్,శ్రీనివాస్ చారి ,ఇసునాతి శ్రీను ,చామ మహేష్ ,జెనర్సింహా ,గట్టొజీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ తెలంగాణ సాయి





- శంభీపూర్ రాజు పుట్టినరోజు వేడుకలను అనాధ పిల్లలతో....
- బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ సాయి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ...

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

ప్రముఖుల పుట్టినరోజు వేడుకలను శాలువాలు కప్పి హడావుడి చేసి వారిని ప్రసన్నం చేసుకునే వారున్నా ఈరోజుల్లో అందుకు భిన్నంగా అనాధ పిల్లలతో కలిసి ఎమ్మెల్సీ శంభోపూర్ రాజు పుట్టినరోజు సందర్బంగా వేడుకలు చేసిన తెలంగాణ సాయి అందరి మన్ననలు పొందాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం మల్లారెడ్డి నగర్ కు చెందిన తెలంగాణ సాయి బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లతో కలిసి పుట్టినరోజు సంబరాలు నిర్వహించారు.శంభీపూర్ రాజు గారి పుట్టినరోజునుపురస్కరించుకొని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ సాయి మహదేవపురంలోని కేర్ అండ్ లవ్ అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి చాక్లెట్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు సైకిళ్లను అందజేయడంతో పాటు అనాధాశ్రమానికి కావలసిన వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుద్ర దూలప్ప, సయ్యద్ రంజాన్, దండుగుల నవీన్, చిన్న చౌదరి, మహేష్, షేక్ జునైద్, అఫ్సర్ అలీ, పూల మల్లయ్య, మూసాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం

- వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి
- టిడబ్ల్యూజేఎఫ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేశం, గడ్డమీది అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం షాపూర్ నగర్ ఉషోదయ టవర్ లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని వివరించారు.



జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్కడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోశాధికారి అమరేందర్ గౌడ్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్నబాబు, బాలరాజు, చైతన్య రెడ్డి, రఫియూద్దీన్ ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, లింగారెడ్డి, సంతోష్ రెడ్డి, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా సైనిక దాడి అప్రజాస్వామికం

- సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్
- వెనిజులా అధ్యక్షుడు మధురో అరెస్టుకు సిపిఐ ఖండన

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీచంగా సార్వభౌమాధికార నియమాలను ఘోరంగా ఉల్లంగిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయదడాన్ని నిరసిస్తూ సిపిఐ జగద్గిరిగుట్ట శాఖ ఆధ్వర్యంలో గుట్ట ఔటపోస్ట్ దగ్గర ట్రంప్ కు వ్యతిరేకంగా నిరసన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్ మాట్లాడుతూ మూడో ప్రపంచ దేశమైన వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను వారు తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమని వారు అన్నారు.వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని వారు విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షపాలు కలిగిన దేశం వెనిజులా అని, ఆ నిల్వలను దోచుకోవాలనే నీచ కుట్రలతో, సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలస వాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ,




ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీన పరచలేవనీ, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలనీ, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా భారత్ దేశ ప్రభుత్వ,ప్రజలు నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి,సిపిఐ నాయకులు రవీ,సామెల్, నారాయణ, యాదగిరి,సైదులు,వెంకన్న, యాకయ్య, ఆశప్ప, రాములు, రమేష్, సత్తయ్య,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సాక్ష రిపోర్టర్ రవి కుమార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శ

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్04/01)2026**

షాద్ నగర్ మాజీ సాక్ష రిపోర్టర్ గౌరవరాజుల రవి కుమార్ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. పట్టణం లోని రతన్ కాలనీలో రవి స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రవి కుమార్ చిత్ర పతానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న వయసులో ఇలా జరగడం బాధాకరమైన విషయమన్నారు. అనంతరం రవి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట నాయకులు సుజీవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై క్షత్రస్థాయి పరిశీలన అభివృద్ధి పనుల పర్యవేక్షణ

బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ (వెస్ట్) లో రోడ్లు మరియు మంజీరా పైప్‌లైన్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు తెలియజేయడంతో, వారితో కలిసిబీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కాలనీలో పర్యటించి సమస్యల వివరాలను ప్రత్యక్షంగా తెలుసుకొన్నారు.వాటిని వెంటనే పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులను కోరి తదుపరి.ఎం.ఎన్. రెడ్డి నగర్ ఉ ఫేస్ 2 లో నూతనంగా శాంక్షన్ అయిన రోడ్ పనులను కాలనీవాసులతో కలిసి పరిశీలించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి, అలాగే వెంకట్ రెడ్డి, గంగాధర్, సత్యనారాయణ, సాత్విక్, సృజన్, సుధాకర్, మహేష్, రమేష్, శంకర్, రాజ్ కుమార్, గోవింద్, జైరాం, శివ, ఓబయ్య బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.





## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్ కు మార్చాలని ఎమ్మెల్యే కి వినతి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినా బిఆర్ఎస్ నాయకులు సూరారం చౌరస్తాలోని అద్దె భవనంలో పనిచేస్తున్న కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని దుండిగల్ కు మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సూరారం చౌరస్తాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అనేకమంది తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండడం వల్ల తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఎదురవుతుందని వాహనాలు పార్కింగ్ చేసే సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాక కార్యాలయం చిన్న స్థలంలో ఉండడం కారణంగా ప్రజలు వేచి ఉండడానికి తగిన సదుపాయం లేదని కాబట్టి వెంటనే దుండిగల్ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న భవనానికి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చినట్లయితే ట్రాఫిక్ రద్దీతోపాటు వాహనాల పార్కింగ్ కు విశాలవంతమైన స్థలం ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు ఒకే చోట లభించే ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం ఏర్పాటు అవుతుందన్నారు. దీనిపై స్పందించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ . జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముసాయిదా హెల్ప్ డెస్క్ ఫిర్యాదుల పరిశీలన

- పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి
- ఈనెల 5, మున్సిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలోని ముసాయిదా హెల్ప్ డెస్క్ నందు వచ్చిన ఫిర్యాదులను ఆదివారం పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ సంబంధించిన ఫిర్యాదులను మునిసిపల్ వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లతో కలిసి క్షత్రస్థాయిలో పరిశీలన చేసి ఓటర్ల జాబితాను సరిచేయాలని మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్ కు సిబ్బందికి సూచించారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈనెల ఐదున మున్సిపల్ కార్యాల నందు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో సలహాలు సూచనలు స్వీకరించబడతాయని తెలిపారు. ఈనెల 9వ తేదీన ఓటర్ల జాబితా ఫిర్యాదులను స్వీకరించి పదవ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.




# వేణుగోపాలస్వామి ఆలయంలో 20 వ రోజు తిరుప్పావై

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో గత 20 రోజులుగా తిరుప్పావై ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమాలు నల్లాన్ చక్రవర్తుల మురళీధర్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందజేస్తూ వేద ఆశీర్వచనము అమ్మవారి శేషమాల అందజేశారు. ఆదివారం నాడు 20వ రోజు కార్యక్రమాల్లో ప్రముఖ వ్యాపారవేత్త, సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, కక్కిరేణి మోహన్, గుండా వెంకన్న, గోపారపు రాజు, కర్నాటి శ్రీనివాస్, రామ శ్రీశైలం, బ్రహ్మదేవర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గండూరి పావని కృపాకర్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ జన్మదిన వేడుకల్ని సూర్యాపేటలోని గండూరి షాపింగ్ మాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సిబ్బంది కేక్ కట్ చేసి గండరి గండూరి పావని కృపాకర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండూరి పావని కృపాకర్ దంపతులు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45వ వార్డు నందు కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో వుంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం తమ వంతు కృషి చేస్తున్నామని, వార్డు ప్రజలు తమపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు ఇలాగే మున్ముందు కూడ కొనసాగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, వ్యాపారులు, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, కుక్కడపు భిక్షం, సందీప్, శ్రీధర్, వేణు, ముఖేష్, కళ్యాణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయవద్దు

- పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం

దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని పెట్రోల్ బంకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడంతో ప్రాణాలు పోవడం జరుగుతుందని దానిని నియంత్రించడం కోసం హెల్మెట్ ధరించాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా కొంతమేరైనా హెల్మెట్ ధరించి వాహనాలు నడపడానికి వాహనదారులు అలవాటు పడతారని ఆయన తెలిపారు. ఇక నుండి ఎలాంటి వాహనదారులైన హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ పోయించుకోవడానికి వస్తే పోసిన పెట్రోల్ బంక్ యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




- 534 మందికి ఉచితంగా వివిధ రకాల వైద్యం ఉచితంగా మందులు అందజేత - 70 మందికి కంటి శాస్త్ర చికిత్సలకు గుర్తింపు

డిండి దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలంలోని రహమంతపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత తూము జనార్దన్ రెడ్డి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అత్యంత భారీ స్పందన వచ్చిందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు . ఆదివారం గ్రామంలో మలక్పేట యశోద ఆసుపత్రి వైద్యుల చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి 534 మంది పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు 70 మందికి కంటి శాస్త్ర చికిత్సలు చేయడానికి గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన తూము జనార్దన్ రెడ్డి తన తండ్రి అయిన తూము కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లతోపాటు ఈసీజీ, జనరల్ ఫిజీషియన్ ,ఆర్తో, ఈఎన్టి, డెంటల్ గైనకాలజిస్ట్, వైద్యులు హాజరై వైద్యం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి ,లయన్స్ క్లబ్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు ,జెడ్ సి వనం శ్రీనివాసులు , తూము బుచ్చిరెడ్డి , తూము నరసింహారెడ్డి, గాజుల రాజేష్ తిప్పర్తి రుక్మారెడ్డి, నల్ల గాసు సత్యనారాయణ , గోవిందు కొండయ్య , చిలుకూరి కాశీనాథ్ , హారిక ,డాక్టర్ సాహితి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి,గ్రామ సర్పంచ్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందేలా సేవలు అందించాలి

- ఆధునిక టెక్నాలజీ ని వుపయోగించి అవకాశాలు పొందాలి- ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పోతు భాస్కర్
- ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వినియోగదారుల మన్ననలు పొందేలా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్లు సేవలు అందించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ గ్రాండ్ బాంకెట్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెరడరేషన్ (టిపిఈటిఎఫ్) 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహాలు నిర్మించుకునే వారికి ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు వారి అభిరుచులకు అనుగుణంగా సేవలు అందించాలన్నారు. యాన్యువల్ మెయింటెనెన్స్ సేవలను అందించడం ద్వారా పెద్ద పెద్ద సంస్థలలో అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ని ఉపయోగించి అవకాశాలు పెంచుకోవాలని అన్నారు. టెక్నిషిన్లు విద్యుత్ పనులు నిర్వహించే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంఘం సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. తమకు ఏమైన కష్టం వస్తే తమను సంప్రదిస్తే తమ వంతు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెరడేషన్ జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎస్ కె మహిమూద్ అలీ, సలహాదారులు బరిశెట్టి శ్రీనివాస్, ఎస్ కె నబి, ప్రధాన కార్యదర్శి బరిశెట్టి సోమయ్య, సట్ల మధు, రమేష్, రవి, రాములు, జానయ్య, సత్యనారాయణ, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మోడ్రన్ కబడ్డికి దేశంలో ఆదరణ పెరుగుతుంది

-క్రీడాకారులు ఆత్మ విశ్వాసంతో ఆటలు ఆడాలి
-మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కుంభం రాంరెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మోడ్రన్ కబడ్డీ ఆటకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందని మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంభం రాంరెడ్డి అన్నారు. హైదరాబాదు లో పిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ నందు ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న రాంరెడ్డి మోడరన్ కబడ్డీ ఆటపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. పురాతన కబడ్డి ఆటకు మార్పులు చేసి ఆయన భారతదేశంలో మోడ్రన్ కబడ్డీని ప్రవేశపెట్టారు. క్రీడాకారులు ఆత్మ విశ్వాసం తో ఆటలు ఆడాలని కుంభం రాంరెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ లో 3వ మోడరన్ కబడ్డీ నేషనల్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ నెల 4 నుంచి 10 వరకు కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి 60 మంది కబడ్డీ క్రీడాకారులకు కోచింగ్ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ టెక్నికల్ డైరెక్టర్ రాజారావు, ప్రధాన కార్యదర్శి టి .రవికుమార్, మోడరన్ కబడ్డీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ పటేల్ నర్సింహ రెడ్డి, ఎం ఎస్ రాజు, తిరుపతి, వీరయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అప్పర్ తుంగ భద్ర డ్యామ్ నిర్మాణం చేస్తుందని దీనికి కేంద్ర ప్రభుత్వం జాతీయ హెూదా కల్పించడం తెలంగాణకు చాలా ప్రమాదకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆలమట్టి ఎత్తు పెంచుతున్నప్పటికి రేవంత్ రెడ్డి మాట్లాడడం లేదని, కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం తన అభ్యంతరాలు తెలియజేయాలని కవిత అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ లో కృష్ణా నది జలాల వాటాల విషయంలో కీలకమైన చర్చ జరుగుతున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ సభ నుండి బాయికాట్ చేయడం చాలా దురదృష్టకరమని అన్నారు. కేవలం హరీష్ రావు నిర్ణయం మేరకే బిఆర్ఎస్ పార్టీ తప్పుడు నిర్ణయం తీసుకుందని సభలో చాలా ముఖ్యమైన విషయము చర్చకు వస్తున్నప్పుడు ప్రతిపక్షం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని హరీష్ రావు తప్పుడు దారిన నడిపిస్తున్నారని కేసీఆర్ ఆయన మాయలో పడవద్దని అన్నారు. పాలమూరు రంగా రెడ్డి ఎత్తిపోతల పథకానికి జూరాల బదులు శ్రీశైలం వద్ద నిర్మాణం చేయడం తెలంగాణకు లాభదాయకం కాదని ఆమె అన్నారు. శనివారం ఆదివారం సూర్యా పేట జిల్లాలోని తుంగతుర్తి సూర్యాపేటలో కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తుంగతుర్తిలోని కేజీవీబీ బాలికల పాఠశాల చెరువు మధ్యలో ఉందని అక్కడ నిత్యం కోతులు, దోమలతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ఈ పాఠశాలను మరొకచోటికి మార్చాలని అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ 2 కాలువలలో కంప చెట్లు మొలుస్తున్నాయని అన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి నీటి నిలువ కోసం పలుచోట్ల రిజర్వాయర్ల నిర్మాణం చేయాలని ఆమె ప్రభుత్వానికి తెలియజేశారు. కాలువలకు లైనింగ్ చేయాలని అన్నారు. రాణి రుద్రమ చెరువు ను రిజర్వాయర్ గా మార్చాలని అన్నారు. తుంగతుర్తి పట్టణాన్ని మున్సిపాలిటీ గా మార్చాలని, తుంగతుర్తి లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సూర్యాపేట పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి 36 కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని మార్కెట్ నిర్మాణం చేసినప్పటికీ వ్యాపారులు రోడ్డు మీదనే కూరగాయలు అమ్ముతున్నారని, 36 కోట్ల భవనం ఎందుకు పనికి రాకుండా వృధాగా పడి వుందని అధికారులు పరిష్కారం చూపాలని అన్నారు. మెయిన్ రోడ్ విస్తరణ లో దుకాణాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే ఊరి బయట నిర్మాణం చేశారని చుట్టూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసుకొని అధిక లాభాలకు అమ్ముతున్నారని, కలెక్టరేట్ ప్రజలకు దూరంగా ఉండిపోయిందని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మల్లు స్వరాజ్యం, బి.ఎన్.రెడ్డి, బండి యాదగిరి, మల్సూరు వంటి ప్రముఖ నాయకుల కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట పట్టణంలో హడావిడిగా ఎన్నికల ముందు సిసి రోడ్ ల నిర్మాణం చేసి ఇప్పుడేమో రోడ్లన్నీ తవ్వుతున్నారని ఇదంతా ఒక ప్రణాళిక లేకుండా చేస్తున్న పనుల వలన ప్రజాధనం వృధా అవుతుందని అన్నారు. సూర్యాపేట పట్టణం లోని జనరల్ ఆసుపత్రి నందు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వైద్యుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. సమావేశంలో జాగృతి రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, చందుల మధు, జితేందర్, సాయి, ఉమారాణి, సైదిరెడ్డి, నకిరేకంటి సతీష్, సంజీవ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# చందంపేట మండల వార్డు ఫోరం అధ్యక్షురాలుగా

- కవితా మీసేవ రమేష్

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త



ప్రజలకు సేవలు అందించడం కోసం రాజకీయ రంగ ప్రవేశం చేసి గత ఐదు సంవత్సరాలుగా ప్రజాసేవకై అంకితభావంతో ప్రజాక్షేత్రంలో కొనసాగి తిరిగి 2025లో జరిగిన ఎన్నికల్లో చందంపేట మండలంలోని బొల్లారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో 5వ వార్డు సభ్యురాలుగా మరోమారు విజయం సాధించిన నేనావత్ కవిత మీసేవ రమేష్ . ఆదివారం చందంపేట మండలంలోని కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో బొల్లారం గ్రామపంచాయతీ అదో వార్డు సభ్యురాలు నేనావత్ కవిత మీసేవ రమేష్ ను చందంపేట మండల ఫోరం అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకం పట్ల కృషిచేసిన వార్డు సభ్యులకు అభినందనలతో పాటు వార్డు సభ్యుల సమస్య పరిష్కారానికి తన వంతు పాత్ర పోషిస్తానని ఆమె తెలిపారు.

# వెనుజులపై అమెరికా దురాక్రమణ దారుణం

- ట్రంపు నియంతృత్వ పెత్తందారి పోకడలను వ్యతిరేకించాలి.
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.
- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో అమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిరసన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వతంత్ర దేశమైన వెనుజులపై అమెరికా అత్యంత పాశవీకంగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను ఆయన భార్యను బంధించి న్యూయార్క్ తీసుకురావడం దారుణమని ఇలాంటి చర్యలను ప్రపంచ శాంతి కోరుకునే ప్రతి ఒక్కరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం ఎం సి పి ఐ (యు) నగర కమిటీ ఆధ్వర్యంలో వెనిజులపై అమెరికా నియంతృత్వ దాడిని ఖండిస్తూ వెనిజులా ప్రజలకు అండగా పార్టీ కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి తెలియజేశారు. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లా డుతూ లాటిన్ అమెరికా దేశాలపై పెత్తనం చెలాయించేందుకు అమెరికా నియంతృత్వ పద్ధతుల్లో దాడులు నిర్వహిస్తూ ఆయా దేశాల సంపదను కొల్లగొట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఈ క్రమంలో వెనుజులా దేశంలో లభ్యమయ్యే చమురు బంగారం సహజ సంపదను తమ ఆధీనంలో తీసుకురావడానికి అకస్మాత్తుగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడైన మదురో నో ఆయన భార్యను అత్యంత కిరాతకంగా బంధించి న్యూయార్క్ తీసుకురావడం ప్రజాస్వామ్యానికి ప్రపంచ శాంతికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. వెనిజులా స్వతంత్ర దేశంగా సోషలిస్టు భావాలతో సమానత్వం స్వేచ్ఛ పద్ధతుల్లో ఎదుగుతున్నదని మన దేశానికి సైతం 10% చమురును అందిస్తున్నదని అలాంటి వెనుజులా దేశం పై అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ కుటిల నీతితో వెనిజులా




దేశాన్ని తన స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు కుట్ర పన్నడం అన్యాయమని సామ్రాజ్యవాద దేశ దేశమైన అమెరికా పెత్తందారి పోకడలతో ప్రపంచ శాంతిని విచ్ఛిన్నశీ చేస్తూ యుద్ధాల పేరుతో దేశాలను అధోగతి పాలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు వెనుజులాకు అండగా నిలబడాలని మోడీ ప్రభుత్వ సైతం వెనుజుల ప్రజలను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమార స్వామి కన్నం వెంకన్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి ఏరియా కార్యదర్శిలు గణిపాక ఓదెలు మహమ్మద్ మహబూబ్ బాషా పరిమళ గోవర్ధన్ రాజు నగర నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలోత్ ప్రత్యూష అప్పనపురి నర్సయ్య మాలి ప్రభాకర్ సింగారపు దాసు తదితరులు పాల్గొన్నారు.

# 11న జరిగే సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

- రాష్ట్ర ఓసి జేఏసీ గౌరవ అధ్యక్షుడు గంగుల ఉపేంద్ర శర్మ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం రోజున ఆర్యవైశ్య సత్రంలో జరిగిన ఓసి జేఏసీ కార్యక్రమానికి కన్వీనర్ శ్రీ గట్టు మహేష్ బాబు అధ్యక్షతన, ఇంటర్నేషనల్ వైశ్యఫెడ్రేషన్ (×ఎఫ్) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన, వరంగల్ ఆర్యవైశ్య పోరాట సాధన కమిటీ కార్యక్రమానికి రాష్ట్ర ఓసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు గౌరవాధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వర్లు హాజరైనారు.ఓసి జేఏసీ ఆధ్వర్యంలో 11.01. 2026 ఆదివారం జరిగే సింహ గర్జన సభ విజయవంతం కోసం వక్తలు అందరూ కలిసి ముక్తకంఠంతో అధిక సంఖ్యలో పాల్గొనాలని సభను జయప్రదం చేయాలని చెప్పారు. మా హక్కుల కోసం మేం పోరాడుతాం! మాకు దక్కాల్సిన ఫలాలు మాకే దక్కాలని, వైశ్యులందరూ ఐకమత్యంతో పోరాడుతామని చెప్పినారు. నాజ –జీూజ ఏ కులానికి వ్యతిరేకం కాదని, ఓసీలు అయినా ఆరు కులాలు వైశ్య,రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి వారి హక్కుల కోసమై పోరాటం అని చెప్పుతూ, 11 1 2026 ఆదివారం జరిగే ఓసి జేఏసీ సింహ గర్జన సభకు వరంగల్ ఆర్యవైశ్యులు వేలాదిగా తరలివచ్చి సభను విజయ వంతం చేయగలరని నాయకులందరూ కోరారు! ఈ కార్యక్రమంలో తోట సంపత్ కుమార్ , వేద ప్రకాష్, పుల్లూరి మధు, మునుగోటి




రమేష్, తాటికొండ రాము, గౌరిశెట్టి శ్రీనివాస్, మదన్ శెట్టి హరిబాబు, గుండా సతీష్, ఆకారం శశిధర్, నకిరేకంటి రామ్మూర్తి, గంప అమర్నాథ్, తాటిపల్లి రాజేశ్వరరావు , చిదర అంజనీదేవి, వల్లాల శైలజ, ఇరుకుల రమేష్, అడ్వకేట్ కొండూరి పశుపతి ఈశ్వర్నాథ్, బోనగిరి విజయలక్ష్మి, గుమ్మడవెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

- వెనిజులా అధ్యక్షుడు మధురో అక్రమ రిఅరెస్టు ను ఖండించండి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ - రంగయ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అమెరికా అధ్యక్షుడు ట్రంపు వెనిజులా దేశాధ్యక్షుడు అయిన మధురోను నిన్న రాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ అమెరికా ఇతర దేశాల మీద పెత్తనం చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలు పేరుతోటి అక్రమంగా మధురోను అతని భార్యను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ప్రతి దేశానికి తన సార్వభౌమత్వం ఉంటుందని దేశాధ్యక్షుడు మంచివారా చెడ్డవారా అనేది ఆ దేశ ప్రజలు తేల్చుకుంటారని మధ్యలో అమెరికా పెత్తనమేందని ప్రశ్నించారు. అమెరికా చూపంత వెనిజులాలోని చమురు బావుల మీద ఉన్నాయని ఏ విధంగానైనా ఆ చమురు బావులను, ఆ దేశంలో ఉన్న ఖనిజ సంపదను ఆక్రమించాలని ఉద్దేశం తోనే అమెరికా ఈ దాడికి పాల్పడిందని విమర్శించారు. ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, పేర్కొన్నారు.



గతంలో కూడా చమురు సంపద ఉన్నటువంటి దేశాల మీద దాడులు చేసి ఆయా దేశాల అధ్యక్షలను నిర్బంధించిన చరిత్ర అమెరికాకు ఉన్నదని అన్నారు. అమెరికా దుష్టత్వాన్ని ఖండిస్తున్నామని ప్రజలందరూ వెనుజులాకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వలదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, సిపిఎం పార్టీ నాయకులు ధర్మారపు సాంబమూర్తి మరియు రాజు, సంపత్, బద్రి, సన్నీ, ఉదయశ్రీ, స్వాతి, శంకర్, రాకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో తులసి పూజా కార్యక్రమం

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో తులసి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు అధికంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మన్నె రవి కమిటీ సభ్యులు పూజారి రాము మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం లో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేష్, అక్కినేని నాగేశ్వరరావు, ఈగ అనిల్,కొత్త కరుణ, కనమర్లపూడి అరుణ,అన్నపూర్ణ, పుష్పవతి ధనలక్ష్మ విజయ పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి

నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

హైదరాబాద్ తన నివాసంలో కామారెడ్డి జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త డా.పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదంత రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షస్తూ, ప్రజా సంక్షమాలలో భాగస్వామ్యం కావాలని కిషన్ రెడ్డి తెలిపినట్లు ఆయన వివరించారు.



# శివనగర్ మీసేవ కేంద్రంలో ఖిలావరంగల్ - ఎమ్మార్వో ఆఫీస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ ఫోర్ట్ రోడ్డులో ఉన్న ఖిలావరంగల్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని, శివనగర్ లోని మున్సిపల్ మీసేవకేంద్రం పై అంతస్తులోకి మార్చుతున్నట్లు తహశీల్దార్ ఎండీ ఇక్బాల్ తెలిపారు.కార్యాలయం మార్పునకు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు. సోమవారం నుంచి పూర్తి స్థాయి సేవలు ఇక్కడి నుంచే అందిస్తా మన్నారు. ఖిలావరంగల్ మండల ప్రజలు, రైతులు కార్యాలయ మార్పునకు సహకరించాలని కోరారు.

# పెద్ద బ్రాండ్ల పేరుతో వరంగల్ నకిలీ వస్త్రాల విక్రయ కేంద్రాల పై

- వరంగల్ ఢిల్లీ పోలీసులు సంయుక్త దాడులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బట్టల దుకాణాలలో ఢిల్లీ పోలీసుల తనిఖీలు ,పెద్ద ఎత్తున పెద్ద బ్రాండ్ల పేరుతో నకిలీ వస్త్రాల పట్టివేత. వరంగల్ బట్టల బజార్‌లో హెూల్‌సేల్ బట్టల షాపుల పేరుతో బ్రాండ్ తో మోసంఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఒక వర్గం వ్యాపారస్తులు డూప్లికేట్ బట్టలు విక్రయిన.డూప్లికేట్ బ్రాండ్లతో వెలుగులోకి రావడం కలకలం వర్జినల్ కంపెనీల పేర్లు ఉపయోగిస్తూ నకిలీ బట్టలు అమ్ముతున్న వ్యాపారులు.హైకోర్టును ఆశ్రయించిన ఒరిజినల్ కంపెనీ యజమానులు.హైకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీ పోలీసు బృందం, అడ్వకేట్‌లతో కలిసి వరంగల్ పోలీసులు సంయుక్తంగా దాడులు..



# దేవరకొండ షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ బాలుర 2 వసతి గృహం విద్యార్థులకు గాలిపటాల పండుగ

- మానసిక ఒత్తిడిని జయించడం కోసం గాలిపటాల పండుగ
- అందమైన రంగురంగుల గాలిపటాలు ఎగురవేసి ఆనందంగా గడిపిన విద్యార్థులు

దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులలో మానసికమైనటువంటి ఒత్తిడిని జయించడం కోసం ఆహ్లాదకరమైనటువంటి ఆటపాటలతో కూడిన ఆనందకరమైనటువంటి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం వివిధ రకాలుగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ బాలుర ూ2 దేవరకొండ గాంధీ నగర్ వసతి గృహంలో నీ విద్యార్థులకు ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గాలిపటాలను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ డబ్ల్యు ఓ దిలీప్ కుమార్ మరియు సిబ్బంది పర్యవేక్షణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో రంగురంగుల గాలిపటాలను విద్యార్థులు ఎగురవేస్తూ అందమైన ఆనందకరమైన అహ్లాదమైన సంతోషాలతో గడిపారు. వీటిని పర్యవేక్షంచడం కోసం హెచ్ డబ్ల్యు ఓ దిలీప్ కుమార్ మరియు సిబ్బంది పర్యవేక్షంచారు.





# ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- చిన్నారి శ్రీరాముల రిషికకు అనారోగ్య సమస్యల గురించి లక్షల రూపాయలు ఆర్థిక సహాయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన చిన్నారి శ్రీరాముల రిషికకు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


EMULA SRINIVASULU, LLM., MBA.,
S.D. TO CHIEF MINISTER
OVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.48/CMRF-LOC/2026, Dated:02-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:31-12-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sriramula Rishika, C/O RAJU, H.NO 4-16 , DHARMARAM, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.5,00,000 (Rupees Five Lakh Only) to undergo Refractry Epilepsy.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Sriramula Rishika,
C/O RAJU,
H.NO 4-16 , DHARMARAM, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# ఎలుగుబంటి వేషంలో కోతులను తరిమిన ఎక్లాస్‌పూర్ గ్రామ యువత





- విచిత్ర వేషధారణతో కోతులను ఊరు దాటించిన గ్రామ ప్రజలు
- కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి

**లగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**

**జనవరి 04 :**

గ్రామంలో కోతుల బెడద రోజురోజుకీ పెరిగిపోతుండటంతో పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ ప్రజలు, పాలకమండలి సభ్యులు కలిసి ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. విచిత్ర వేషధారణ, ఎలుగుబంటి రూపంతో గ్రామమంతా తిరుగుతూ కోతులను ఊరి బయటికి తరిమివేశారు. ఈ ప్రయత్నంతో కోతులు తాత్కాలికంగా గ్రామాన్ని విడిచి నట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల గ్రామంలో కోతులు పిల్లలు, వృద్ధులపై దాడులు చేయడం, ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేయడం వంటి ఘటనలు పెరిగాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల భయంతో ప్రజలు సాధారణ పనులు చేసుకోవడానికే వెనకాడుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రైతులు సాగు చేసిన మొక్కజొన్న, కూరగాయలు, చిక్కుడుకాయలు, పండ్ల చెట్లను కోతులు పూర్తిగా నాశనం చేస్తున్నాయని తెలిపారు. కళ్లముందే పంటలు పాడవుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవు తున్నా రు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా బాధ్యతలు చేపట్టిన గ్రామ పాలకమండలి, యువత కలిసి కోతుల సమస్యపై చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కోతులు గ్రామం నుంచి బయటికి వెళ్లినప్పటికీ, ఇది శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు. గ్రామాల్లో కోతుల సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం చూపాలంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి, సంబంధిత శాఖల ద్వారా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక నిధులు కేటాయించి, గ్రామాలను కోతుల బెడద నుంచి విముక్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్, ఉప సర్పంచ్ లెగ్గిశెట్టి రాకేష్ , వార్డు సభ్యులు, గ్రామ యువత, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన వేములవాడ ఎమ్మెల్యే ఆది

- మల్లన్న స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం, కాచారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మైలారం మల్లన్న స్వామి వారి కళ్యాణం మరియు బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని బోనం ఎత్తి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లన్న స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.





# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మణిదీప్‌ను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లె గ్రామానికి చెందిన పొన్నాల మణిదీప్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణిదీప్‌ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితి గూర్చి అడిగి తెలుసుకున్నారు బాధితుడికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

- నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు
- పట్టణ బిఆర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన నాయకులు ఎండి పీర్ మహమ్మద్ కుమారుని వివాహ వేడుక పట్టణంలోని రాజశ్రీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఏనుగు తిరుపతిరెడ్డి, రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.





# విషాదకర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో నూతన సంవత్సర రోజున జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బిక్కనూరు సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు ?కొత్త ఏడాది ఉత్సాహంగా ప్రారంభం కావాల్సిన వేళ, బిక్కనూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ కుటుంబంలో రోడ్డు ప్రమాదం రూపంలో పెను విషాదం నెలకొంది. కామారెడ్డి కలెక్టరేట్ వద్ద జరిగిన ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ??షబ్బీర్ అలీ బాధిత కుటుంబాన్ని సందర్శించి, వారిని పరామర్శించారు. రేఖ సుదర్శన్ తో పాటు వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# జనవరి 17, 18 తేదీల్లో నాగయ్యపల్లి - దుబ్బ రాజన్న జాతర మహోత్సవం

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా దుబ్బ
- రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజ రాజేశ్వర స్వామి వారి మాఘమాస అమావాస్య జాతర ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జాతర పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దుబ్బ రాజన్న జాతర భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని, గ్రామీణ సంప్రదాయాలు, ఆచారాలకు అద్దం పట్టే ఈ జాతరను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- సంఘ ఐక్యతతో గ్రామాభివృద్ధి  గౌడ సంఘ నేతల సంకల్పం

**జమ్మికుంట: జనవరి 4, నీలగిరి వార్త**

వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ రోజు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. గ్రామంలోని గౌడ సంఘానికి చెందిన పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. సంఘ భవిష్యత్ కార్యాచరణ, గ్రామంలో గౌడ కులానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యుల సమ్మతితోఅధ్యక్షుడిగా దూలం కనకయ్య గౌడ్,ఉపాధ్యక్షుడిగా దూలం శ్రీకాంత్ గౌడ్,కోశాధికారిగా దూలం సురేష్ గౌడ్,కార్యదర్శిగా దూలం వెంకటేష్ గౌడ్ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగాదూలం గోపి, మడ్డి గోపి, దూలం కిరణ్, దూలం రంజిత్, దూలం మహేందర్, దూలం అజయ్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూమల్లారెడ్డిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఎప్పటి నుంచో ఐక్యతతో ముందుకు సాగుతుందని, అదే సంప్రదాయం కొనసాగిస్తూ నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో సంఘం కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా పేద కుటుంబాలు, నిరుపేద విద్యార్థులు, ఉపాధి లేని యువతకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. చదువుకు దూరంగా ఉన్న పిల్లలను ప్రోత్సహించడం, యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దూలం కనకయ్య గౌడ్ మాట్లాడుతూతమపై



ఉంచిన విశ్వాసానికి సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం ఐక్యతే తమ బలమని, అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గ్రామంలోని ప్రతి గౌడ కుటుంబానికి సంఘం అండగా నిలుస్తుందని, ఎలాంటి సమస్య వచ్చినా కలిసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉపాధ్యక్షుడు దూలం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూసంఘ అభివృద్ధికి అధ్యక్షుడితో కలిసి సమిష్టిగా పనిచేస్తామని, యువతను సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా భాగస్వాములను చేస్తామని అన్నారు. గౌడ సంఘం పేరును మండల స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు: సర్పంచ్ పటేల్ సాయిలు ఉదారత!

**- రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకులు అరుదుగా ఉంటారు. కానీ, తాను ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తూ, మానవత్వాన్ని చాటుకున్నారు ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామ నూతన సర్పంచ్ పటేల్ సాయిలు.**

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

సొంత నిధులతో పేదవాడికి ఆసరా ఎన్నికల సమయంలో గ్రామానికి చెందిన బీద కుటుంబానికి చెందిన, బధిరుడైన మంగళి రమేష్ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన సాయిలు గారు, అతనికి అండగా ఉంటానని అప్పట్లో హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, ప్రభుత్వం నుండి రమేష్‌కు అధికారికంగా పింఛన్ మంజూరయ్యేంత వరకు, తన స్వంత కష్టార్జితం నుండి ప్రతి నెలా రూ. 2,000 అందజేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే నేడు రూ. 2,000 నగదును రమేష్‌కు అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు. ఇకపై ప్రతి నెలా 5వ తేదీ లోపు ఈ సాయం అందుతుందని ఆయన వెల్లడించారు.

**గ్రామ అభివృద్ధియే లక్ష్యం:**

ఈ సందర్భంగా సర్పంచ్ పటేల్ సాయిలు గారు మాట్లాడుతూ.. ‹నన్ను నమ్మి గెలిపించిన వెల్లుట్ల గ్రామ ప్రజలకు నేను ఎల్లవేళలా రుణపడి ఉంటాను. సర్పంచిగా



ఐదేళ్ల కాలంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి నా శాయశక్తులా కృషి చేస్తాను. ప్రజల అభిమానం, దేవుని ఆశీస్సులు ఇలాగే ఉంటే వెల్లుట్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను› అని ధీమా వ్యక్తం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిగా బాధ్యత చేపట్టడమే కాకుండా, ఒక అన్నలా పేదవారిని ఆదుకుంటున్న సర్పంచ్ పటేల్ సాయిలు గారిని గ్రామస్తులు ఘనంగా అభినందిస్తున్నారు.

# బాధిత కుటుంబాలని పరామర్శించిన - మాజీ మున్సిపల్ చైర్మన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పూజారి రాములు గారి భార్య పూజారి స్వరూప ఈరోజు ఉదయం ఆకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు.అదేవిధంగా తిమ్మారెడ్డి గ్రామానికి చెందినా టీచర్ సాయిరెడ్డి,మహిపల్ రెడ్డి వాళ్ళ మాతృమూర్తి చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సామెల్,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఆపరేషన్ కవచ్ లో బాగంగా రాత్రి వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

**-ప్రజల రక్షణే కామారెడ్డి పోలీసుల లక్ష్యం**

**- గంజాయి రవాణాను భగ్నం చేసిన పోలీసు సిబ్బందిని అభినందించి క్యాష్ రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమం గణనీయమైన ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంతరాష్ట్ర దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగదల, గంజాయి రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరలను అదుపులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతీ వాహనం కూడా తనిఖీ చేయబడుతున్నాయి.ఆపరేషన్ కవచ్ లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి చౌరస్తా వద్ద రాత్రి సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ బృందం అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమములో హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను కూడా ఆపి అనుమానంతో పూర్తిగా తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిసుతున్న ముగ్గురు నిందితులను పట్టుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, దేవునిపల్లి పియస్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి ముగ్గురు నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. రాత్రి తీవ్ర చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల పట్టివేతలో కీలక పాత్ర పోషించిన 6 గురు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించడం జరిగింది.

**వారి వివరాలు:**

1.ఎల్. నరసయ్య (ఏఎస్ఐ, దేవునిపల్లి), 2. సుబ్బారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్), 3.రెడ్డి నాయక్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్), 4.సంతోష్ (ఏఆర్ కానిస్టేబుల్), 5. బలరాం (ఏఆర్ కానిస్టేబుల్) 6. భూపతి (హోమ్ గార్డ్ ఉ దేవునిపల్లి



పీఎస్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. రాత్రి సమయంలో చలిని కూడా లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రతిరోజూ జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయములో కూడా ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆపరేషన్ కవచ్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే నర్సన్నపల్లి వద్ద తనిఖీ చేయగా గంజాయి పట్టివేత జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలోని పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వ హిస్తూ నిబద్ధతతో పనిచేయడం ఎంతో సంతోషకరమని, విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ నేరస్తుల ప్రతీకదలికపై కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే గౌరవం, గుర్తింపు, రివార్డులు వాటంతటఅవే వస్తాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమంగా పని చేసే పోలీస్ సిబ్బందికి తగిన అవార్డులు, రివార్డులు ఇకపై కూడా తప్పకుండా అందజేయబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి, దొంగ తనాలు మరియు ఇతర అక్రమ కార్యక లాపాలను అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు కొనసాగిస్తుంది. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వేములవాడ పోలీసు అధికారుల శుభాకాంక్షలు

**- వేములవాడ రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాస్ రూరల్ ఎస్సై వెంకట రాజం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వేములవాడ రూరల్ సర్కిల్ సిఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై వెంకట రాజం ఎమ్మెల్యేకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ కొత్త ఏడాదిలో అంతా శుభం కలగాలని ఆకాంక్షంచారు ఇచట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఊరి కోసం 'చంద్రశేఖర్ణ అడుగు.. మౌలాన్ ఖేడ్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కన్నతండ్రి దూరమైనా.. ఊరందరికీ కొడుకై నిలిచిన యువ నాయకుడు హైదరాబాద్ విలాసాలను వీడి.. పల్లె ప్రగతి కోసం కంకణం కట్టుకున్న వైనం తనలాంటి అభాగ్యులు ఉండకూడదని.. కష్టాలను ఎదురించి సర్పంచ్ గా విజయం

**మౌలాన్ ఖేడ్:**

సొంత ఊరి మట్టి వాసన, అక్కడి ప్రజల కష్టాలు ఒక యువకుడి మనసును మార్చాయి. వ్యక్తిగత బాధను దిగమింగుకుని, ఊరి బాధ్యతను భుజానికెత్తుకున్న ఆ యువకుడే మౌలాన్ ఖేడ్ గ్రామ సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్. ఆయన ప్రస్థానం మరియు ఆశయాల పరంపర ఇదీ:

**బాధ్యత కలిగిన 'పెద్దకొడుకు':**

చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన చంద్రశేఖర్, ఆ బాధ ఎలా ఉంటుందో స్వయంగా అనుభవించారు. తనలాంటి అభాగ్యులు ఈ గ్రామంలో ఉండకూడదని, ఊరందరికీ తానొక పెద్దకొడుకుగా అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.

-నగర జీవితాన్ని వీడి.. పల్లె బాట: హైదరాబాద్‌లో స్థిరపడే అవకాశం ఉన్నప్పటికీ, మౌలాన్ ఖేడ్ గ్రామ పరిస్థితులను చూసి ఆయన చలించిపోయారు. కన్న ఊరికి ఏదైనా చేయాలన్న తపనతో తిరిగి వెనక్కి రాకుండా, పల్లె ముఖచిత్రాన్ని మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

**- కష్టాలను ఎదురించిన ధీరుడు:**

రాజకీయ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో సవాళ్లను, కష్టాలను నిబ్బరంగా ఎదుర్కొని చిన్న వయసులోనే సర్పంచ్‌గా గెలుపొంది యువతకు ఆదర్శంగా నిలిచారు.

**- సంకల్పం - సమగ్ర అభివృద్ధి:**

కేవలం పదవి కోసమే కాకుండా, గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు. మౌలిక వసతులు, విద్య, వైద్యం వంటి రంగాల్లో మౌలాన్ ఖేడ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.



**- ప్రజలకు కృతజ్ఞతలు:**

తన మీద నమ్మకం ఉంచి, సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ ఆయన మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల బాధ్యతలే తన బాధ్యతలుగా భావించి పని చేస్తానని పునరంకితమయ్యారు.

# ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మనారాయణ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టియుఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తేదీ 4 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభమైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టియుఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం అల్వాల్ నందు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మనారాయణ మాట్లాడుతూ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్లా పోశెట్టి ఆదేశానుసారం మేరకు ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించనైనదని తెలియజేశారు ఇచట కళాకారులు ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.





# బహుముఖ ప్రజ్ఞాశాలి రాజేందర్ నాథ్: అక్షర యోధుడు.. సేవా శిఖరం!

**- వృత్తిలో నిబద్ధత.. ప్రవృత్తిలో సేవ.. 41 ఏళ్ల అప్రతిహత జర్నలిజం ప్రస్థానం. - జాతీయ స్థాయిలో తెలుగు జర్నలిజం జెండాను ఎగురవేసిన ధీశాలి.**

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి పట్టణంలో ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో ప్రయాణాన్ని మొదలుపెట్టి, అకుంఠిత దీక్షతో జాతీయ స్థాయి అత్యున్నత పదవులను అధిరోహించిన రాజేందర్ నాథ్ జీవన ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకం. గత 41 ఏళ్లుగా పత్రికా రంగంలో నిరంతరాయంగా కొనసాగుతూ, అటు ఆధ్యాత్మికం, ఇటు వాణిజ్య రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తూ ః అందరివాడుఃగా గుర్తింపు పొందారు. జాతీయ స్థాయి గుర్తింపు - కీలక పదవులురాజేందర్ నాథ్ సుదీర్ఘ అనుభవాన్ని మరియు అంకితభావాన్ని గుర్తించిన జాతీయ విలేకరుల సంఘం (చీఖజీ-×) ఇటీవల ఆయనను జాతీయ ఉపాధ్య క్షులుగా నియమించింది. అదేవిధంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికై తోటి విలేకరుల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.ఆధ్యాత్మిక సారథ్యం - ఆలయ అభివృద్ధి జర్నలిస్టుగానే కాకుండా, ఆధ్యాత్మిక రంగంలోనూ రాజేందర్ నాథ్ సేవలు అనన్యం. శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా 2025లో దాతల సహకారంతో మరియు మదన్మోహన్ తోడ్పాటుతో ఆలయాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక క్షత్రంగా తీర్చిదిద్దారు.వాణిజ్య రంగం మరియు సమన్వయ కర్త కేబుల్ ప్రసారాల రంగంలో తనదైన శైలిలో రాణిస్తూ, నమ్మకానికి మారుపేరుగా నిలిచారు. నూతనంగా ఈ రంగంలోకి వచ్చే విలేకరులకు మార్గదర్శిగా ఉంటూ, అందరినీ కలుపుకుపోయే రాజేందర్ నాథ్ వ్యక్తిత్వం ఎంతో ఉన్నతమైనది. ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకునే మనస్తత్వంతో అందరి మన్ననలు పొందుతున్నారు. అన్నదమ్ముల అనుబంధం - సేవలో భాగస్వామ్యంరాజేందర్ నాథ్ అడుగుజాడల్లోనే సోదరుడు ఉక్కలకార్ శ్రీనివాస్ కూడా సీనియర్ విలేకరిగా సేవలందిస్తున్నారు. అటు వార్తా రంగం, ఇటు వాణిజ్య మరియు సేవా రంగాల్లో ఈ అన్నదమ్ములు ఇరువురూ కలిసి సాగిస్తున్న ప్రయాణం ఆదర్శనీయంగా నిలుస్తోంది.

తెలంగాణ ఎక్స్‌ప్రెస్: ఒక ప్రత్యేక గుర్తింపు ఈ సుదీర్ఘ ప్రస్థానంలో రాజేందర్ నాథ్ ఃతెలంగాణ ఎక్స్‌ప్రెస్ః అనే పత్రికను సమర్థవంతంగా నడుపుతూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును చాటుకుం టున్నారు. సమాజ హితమే పరమావధిగా, ప్రజల గొంతుకగా ఈ పత్రిక ద్వారా అందిస్తున్న సేవలు కొనియాడదగినవి.

**విజయాల పట్టిక:**

-రంగం ఎ బాధ్యత / విజయం
- అనుభవం ఎ 41 ఏళ్ల సుదీర్ఘ పత్రికా ప్రస్థానం
- జాతీయ పదవి ఎ జాతీయ విలేకరుల సంఘం ఉపాధ్యక్షులు ఎ
- రాష్ట్ర పదవి ఎ రాష్ట్ర విలేకరుల సంఘం



కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ
- ఆధ్యాత్మికం ఎ అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శి
- వాణిజ్యం కేబుల్ రంగంలో విశిష్ట గుర్తింపు
- పత్రిక ఎ ఃతెలంగాణ ఎక్స్‌ప్రెస్ః అధినేత

రాజేందర్ నాథ్ అంటే కేవలం ఒక పేరు కాదు.. అది నాలుగు దశాబ్దాల నమ్మకం. అక్షరం, భక్తి, వాణిజ్యం.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ, సోదరుడు శ్రీనివాస్ తోడ్పాటుతో ఃతెలంగాణ ఎక్స్‌ప్రెస్ః సాక్షిగా సాగుతున్న ఈ ప్రస్థానం భావితరాలకు దిక్సూచి.

# అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 04 :**



తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ను కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజల సంక్షమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యలపై సత్వర స్పందనతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీటీఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంబోతు రవి నాయక్,లగిశెట్టి రాకేష్ బరపటి తిరుపతి, బరపటి సురేష్, అభినయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సీమ ద్రోహి చంద్రబాబు.. మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం, జనవరి 4 (నీలగిరి వార్త)

మంత్రాలయం:తెలంగాణ అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చరిత్ర లో సీమ ద్రోహి గా నిలిచిపోతారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు పాలనలో అమరావతి తప్ప సీమ ప్రాంతానికి నిధులు, ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాయలసీమ కు సాగునీటిని అందించే విషయం లో తెలుగు రాష్ట్రాల సీఎం లు కుమ్మక్కై తీవ్ర అన్యాయం కు పాల్పడుతున్నారన్నారు. వారి స్వలాభం కోసం రాయలసీమ ప్రజల జీవనాడిగా చెప్పుకునే కృష్ణ జలాలు రాకుండా అడ్డుకట్ట వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండస్తున్నాం.ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే లు, మంత్రులు రాజీనామా చేయాలి. రాష్ట్రానికి, రాయలసీమ కు ద్రోహం చేస్తున్న ప్రభుత్వం లో మంత్రులు గాను, ఎమ్మెల్యేలు గాను కొనసాగడానికి ఎలాంటి నైతిక హక్కు లేదని ప్రజల ప్రయోజనాలు కాపాడలేని వీళ్లంతా చరిత్ర హీనులుగా మిగిలి పోతారని ఎమ్మెల్యే వివరించారు. జగన్ మోహన్ రెడ్డి కి పేరు వస్తుందని గత ప్రభుత్వం లో చంద్రబాబు తెలంగాణలో ఉన్న టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు.



## భారత కమ్యూనిస్టు పార్టి శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

మంత్రాలయం, జనవరి 4 (నీలగిరి వార్త)

మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం మండల కేంద్రం లోని స్థానిక జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ ఆవరణంలో సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మణ నాయక్ అధ్యక్షతన మండల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి మునెప్ప , జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమజీవుల సమర శంఖం భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు ఈనెల 18 వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరుగు జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ జయంతి ఉత్సవాలకు మండల కేంద్రం నుండి రైతులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ సానుభూతిపరులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు, పట్టణ నాయకులు ఎం విజయ్, మహబూబ్ హుసేని రైతు సంఘం నాయకులు హనుమంతు, లక్ష్మిరెడ్డి, చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## యువత వ్యాపార రంగంలో రాణించాలి





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : యువత ప్రభుత్వం ఉద్యోగం కొరకు ఎదురు చూడకుండా, స్వయం ఉపాధిని ఎంచుకుంటూ వ్యాపార రంగంలో రాణించాలని పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం కొవ్వూరు గమన్ బ్రిడ్జ్ టోల్గేట్ దగ్గర ఎన్ హెచ్ 16 రోడ్ రాజమండ్రి టు విజయవాడ వెళ్లే రూట్లో దొమ్మేరు వైస్ ప్రెసిడెంట్ కలగర సుబ్బారావుఈదర భరత్ తేజచెరుకూరి సందీప్ జాస్తి చైతన్య కలిసి ఏర్పాటుచేసిన అలనాటి తెలుగు రుచులు గోదావరి హబ్ హోటల్ నూతన వ్యాపారాన్ని మంత్రి కందులు దుర్గేష్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ యువత ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో వ్యాపారాలు నిర్వహించి ఆర్థికంగా రాణించాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రతి కుటుంబం పారిశ్రామివేత్తలుగా మార్చాలని సంకల్పానికి యువత సుబ్బారావు,ఈదర భరత్ తేజచెరుకూరి సందీప్ జాస్తి చైతన్య లు పారిశ్రామికవేత్తలుగా రాణించా లన్నారు, నూతన వ్యాపారాన్ని తలపెట్టిన వారికి మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం సభ్యులు మాట్లాడుతూ ఉదయం టిఫిన్ టీ కాఫీ మధ్యాహ్నం వెజ్ నాన్ వెజ్ భోజనం బిర్యానీ సాయంత్రం టిఫిన్ భోజనం బిర్యాని స్నాక్స్ క్వాలిటీ తో లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి మాజీ మున్సిపల్ చైర్ చైర్మన్ సురపనేని చిన్ని ఎంపీపీ కాకర్ల నారా యుడు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్జీల్లీ రామకృష్ణ జడ్పిటిసి బొంత వెంకటలక్ష్మి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యదేవర రంజిత్ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు దొమ్మేరు సొసైటీ అధ్యక్షులు గారపాటి రామకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కాకర్ల సత్యేంద్ర మురమళ్ళ సత్యనారాయణ మూర్తి దొమ్మేరు గ్రామస్తులు నియోజవర్గం నుండి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్న బాలకృష్ణ కి సత్కారం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కి ఐ పంగిడి గ్రామంలోని పునీత జోజప్ప దేవాలయంలో రెవరెండ్ ఫాదర్ కొచ్చర్ల అమృతరాజ్ ఫాదర్ జూబ్లీ ముగింపు వేడుక జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి టిడిపి సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ పాదర్లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐ పంగిడి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న జొన్న బాలకృష్ణకు అభినందనలు తెలిపారు.



## జూదాలు నివసిస్తే కఠిన చర్యలు ఎస్సై

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు మండలంలో కోడిపందాలు పేకాట వంటి జుదలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చాగల్లు ఎస్సై కె నరేంద్ర అన్నారు చాగల్లు గ్రామం ఇందిరమ్మ కాలనీలో ఆదివారం ప్రజలకు ఎస్సై నరేంద్ర అవగాహన కల్పించారు. ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గత మూడు రోజుల నుండి చిక్కాల, మార్కొండపాడు గ్రామాలలో ప్రజలకు సైబర్ నేరాలు జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తులకు ఆధార్ ఓటిపి నెంబర్ చెప్పవద్దని మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన తన దృష్టికి తెలియజేయాలని ఆయన తెలియజేశారు.



## మార్కాపురంలో 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమం

మార్కాపురం జిల్లా జనవరి 4 నీలగిరివార్త ప్రతినిధి

37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు జనవరి 01 నుండి జనవరి 31 వరకు 30 రోజులపాటు "శిక్షణతో భద్రత ఉ సాంకేతిక ద్వారా పరివర్తన" అనే నినాదంతో నిర్వహించబడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జనవరి 4 మార్కాపురం జిల్లా కేంద్రంలోని మార్కాపురం రైల్వే స్టేషన్ మరియు కారు స్టాండ్ వద్ద జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు నిర్వహించబడింది.
ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. మాధవరావు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలు, వాటి నివారణ చర్యలు, రోడ్డు మీద డ్రైవర్ బాధ్యతలపై వివరించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఓవర్ స్పీడ్‌కు పాల్పడకుండా, కారు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించరాదని సూచించారు.
అలాగే వాహనం నడిపేటప్పుడు పక్క వారితో మాట్లాడకుండా రోడ్డుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలని, ప్రతి డ్రైవర్ రోడ్డుపై వాహనం నడిపేటప్పుడు తన కుటుంబాన్ని గుర్తు చేసుకుని జాగ్రత్తగా నడపాలని, ప్రమాదం జరిగితే కుటుంబమే ఎక్కువగా నష్టపోతుందని వివరించారు.
ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ ఉండాలని, అలాగే ప్రతి డ్రైవర్ దగ్గర చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమానికి ఆటో, కారు డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరై రహదారి భద్రతపై సూచనలు స్వీకరించారు.



## మద్దూరు గ్రామంలో ప్రజలకు ఎస్ఐ అవగాహన

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు మండలంమద్దూరు గ్రామంలో కొవ్వూరు రూరల్ ఎస్సై కె శ్రీహరి ప్రజలకు పలు అంశాలపై అవగాహనకల్పించారు మద్దూరు గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది కొవ్వూరు రూరల్ ఎస్సై కె శ్రీహరి హిందూ సమ్మేళనానికి హాజరైన సుమారు 200 మంది ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ క్రైమ్ రోడ్ ప్రమాదాలుదొంగతనాలు ఇళ్లలో చొరబాటు గంజాయి సంబంధిత సమాచారంఇంట్లో గానీ లేదా కాలనీలో గానీ ఏదైనా అనుకోని సంఘటన / ఆపద జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రాథమికంగా ఇచ్చే సమాచారం చాలా విలువైనదని,తెలియజేశారు.సమాచారం అందిన వెంటనే పోలీసులు తక్షణమే స్పందించే అవకాశం ఉంటుందని వివరించారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారుఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## మార్కాపురంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మార్కాపురం జిల్లాజనవరి 4 నీలగిరి వార్తా ప్రతినిధి.



నూతనంగా ఏర్పాటు చేయబడిన జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ నెల జనవరి 5వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఒక ప్రకటనలో తెలిపారు.మార్కాపురం జిల్లా పరిధిలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొం డపాలెం నియోజకవర్గాల ప్రజలు తమకు సంబంధించిన పోలీస్ సమస్యలు, ఫిర్యా దులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.ప్రజల సమస్యలను వేగవంతంగా, సమర్థవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## నాలుగు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు ప్రజలకు ద్రోహం : డా. షేక్ మహబూబ్ వలి

మార్కాపురం జిల్లా జనవరి 4 నీలగిరి వార్తా ప్రతినిధి



ఎన్నికల సమయంలో ఐదు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన అనంతరం కేవలం నాలుగు నియోజకవర్గాలతోనే జిల్లా ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజలకు తీవ్ర ద్రోహం చేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి తీవ్రంగా విమర్శించారు.నల్లమల అటవీ ప్రాంతంతో పరిమితమైన ఈ జిల్లాకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, రవాణా వసతులు లేకపోవడం వల్ల రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జీ.డీ.డీ.పీ పరంగా మార్కాపురం జిల్లా వెనుకబడే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.మార్కాపురానికి సమీపంలో ఉన్న దొనకొండ ప్రాంతంలో 54 వేల ఎకరాల ప్రభుత్వ భూములు, బ్రిటిష్ కాలం నాటి ఎయిర్ స్ట్రిప్ ఉన్నప్పటికీ ఆ ప్రాంతాన్ని జిల్లాలో చేర్చకపోవడం వల్ల జిల్లాకు రావాల్సిన ఆదాయ అవకాశాలు కోల్పోయినట్లయ్యిందన్నారు.ప్రజలకు వైద్య సేవలపై ఆశ కలిగించిన మార్కాపురం మెడికల్ కాలేజీని పీపీపీ విధానంలో ప్రైవేట్ చేతులకు అప్పగించడం బాధాకరమని, అలాగే శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని జిల్లాలో కలపకపోవడం చారిత్రక తప్పిదమని డా. మహబూబ్ వలి వ్యాఖ్యానించారు.తలలేని మొండంలా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి అవకాశాలను దూరం చేశారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయకపోతే ప్రజల ఆగ్రహాన్ని తప్పించుకోలేరని ఆయన సూచించారు.

# రంగారెడ్డి జిల్లా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

పాఠశాలల్లో భాషా పండితుల పాత్ర కీలకం

ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ పిలుపు

ఆర్ యు పి పి అధ్యక్షులు నరసింహులు సీనియర్ నాయకులు గోపాల్ జి వెంకటస్వామి ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**రంగారెడ్డి నీలగిరి వార్తా ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ను లాంచనంగా ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం వనస్థలిపురం లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే గోపాల్ జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ ఆర్ యు పి పి రాష్ట్ర అధ్యక్షులు శానమోని నర్సింహులు లు లాంచనంగా ఆవిష్కరించగా ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని పండిత పరిషత్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పంబ వెంకట స్వామి సమన్వయం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేందర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శులు అమీర్ పాషా జానకి రామ్ రాష్ట్ర సాహితీ కార్యదర్శినందిగామ కిషోర్ జిల్లా గౌరవ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి సలహాదారులు పరమేశ సంయుక్త కార్యదర్శులు లక్ష్మయ్య బాలస్వామి ఇబ్రాహీం పట్నం అధ్యక్షులు జగన్ లు పాల్గొనగా సందర్భంగా ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ పాఠశాల విద్యా వ్యవస్థలో భాషా పండితుల పాత్ర అత్యంత కీలకంగా మారిందని మాతృభాషల ద్వారా విద్యా బోధన బాల్య దశ లోసృజనాత్మకతను పెంపొందించి దిశగా పనిచేస్తుందని ఆయన అన్నారు అనంతరం ప్రముఖ సంఘ సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పద్యాలు శ్లోకాల ద్వారా విద్యార్థులలో నైతిక ప్రవర్తనను నైతికతను పెంపొందిస్తూ స్కూల్లలో పండితులు కీలకంగా వ్యవహరించాలని మాతృభక్తిని గురుభక్తిని సమాజంలో మెలగవలసిన తీరుతెనులను బోధించాలని ఆయన అన్నారు అనంతరం రంగారెడ్డి జిల్లా పండిత పరిషత్ అధ్యక్షులు కె.గోపాల్ జి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎలాంటి ప్రమోషన్లు లేకుండా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి సర్కార్ భాషా పండితులకు ప్రమోషన్లు కల్పించిందని ఇది పండిత పండిత పరిషత్ పోరాటం వల్లనే






సాధ్యమైందని ఆయన అన్నారు తెలుగు హిందీ ఉర్దూ భాషలలో సృజనాత్మకతను పెంపొందించేందుకు రంగారెడ్డి జిల్లా పండిత పరిషత్ విశేషంగా కృషి చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి పేర్కొన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించారు

## ప్రకాష్ గౌడ్ సహకారంతో కార్పొరేటర్ గా బరిలో ఉంటా - కాళిదాస్

**రాజేంద్రనగర్ . జనవరి 4 .నీలగిరి వార్తా ప్రతినిధి.**



రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మైలార్ దేవుపల్లి డివిజన్ నుండి తాను బరిలో నిలుస్తానని కాళిదాస్ తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు . మొదటినుండి ప్రకాష్ గౌడ్ అనుచరుడుగా ఉంటూ ప్రజలకు తన వంతు సేవ చేశానని తెలిపారు . త్వరలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలో నిలుస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో ప్రభుత్వ సహకారంతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని దానికి తోడు నేను కూడా అభివృద్ధిలో పాలుపంచుకుంటానని అన్నారు. ప్రజలు ఎప్పుడు ప్రకాష్ గౌడ్ ను బలపరుస్తూ అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. అధిష్టాన వర్గం ఆదేశిస్తే విజయం సాధించి తీరుతానని కాళీ దాస్ ధీమా వ్యక్తం చేశారు.

## గోంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో తంగడపల్లి శివాలయంలో భిషేకంఅన్నదానం

శివాలయంలో విశేష అభిషేకం, భక్తులకు బిక్షఅన్నదానం

గ్రామ పెద్దలు, యువత, భక్తుల పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయం

**రంగారెడ్డి జిల్లా నీలగిరి వార్తా ప్రతినిధి. జనవరి 5 చేవెళ్ల న్యూస్**



తంగడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో (ఆదివారం) భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గుంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత భక్తి భావంతో జరిగాయి. ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ యువతను దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంగుపల్లి శ్రీపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండడం నా బాధ్యత. భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా మరిన్ని అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాను. గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మానవత్వం పెరగాలన్నదే నా లక్ష్యం" అని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమంలో గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు



## బేస్మెంటుకె పరిమితమైన మున్సిపల్ నూతన భవనం

**ప్రజాసాక్షి చండూరు మండలం జనవరి 04**

నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ నూతన భవనానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2022 లో అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.అప్పటి ప్రభుత్వ టెండర్లు వేసి పనులు మొదలు చేయడం జరిగింది. పనులు బేస్మెంట్ లెవల్ లో నిలిచిపోవడం.శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టి మూడు సంవత్సరాలు గడిచిన గాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది చండూరు మున్సిపల్ నూతన భవన నిర్మాణం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భవన నిర్మాణ పనులలో ఎలాంటి పురోగతి లేకపోవడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇకనైనా ప్రభుత్వం,ఎమ్మెల్యే దృష్టి సారించి భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలి.



## శంకర్ పల్లి మున్సిపాలిటీపై రెండో సారి గులాబీ జెండా ఎగురవేద్దాం - పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా నీలగిరి వార్తా ప్రతినిధి. జనవరి 5**

శంకర్పల్లి న్యూస్ బలమైన నాయకత్వం, క్యాడర్,ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది.మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలాన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు.మున్సిపాలిటీ లలో అనేక సమస్యలు నెలకొన్నాయని,వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అధ్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు.త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసొల్లా శ్రీధర్, , సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాల కృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రవి మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి,పోచయ్య, శంకర్,జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన విహారయాత్రలో పాఠశాల విద్యార్థులు

**నీలగిరి వార్తా ప్రతినిధి.చండూరు మండలం జనవరి 04**

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ మండల పరిషత్, ప్రాథమిక పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులతో విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా వరంగల్ జిల్లా సమీప చారిత్రాత్మక ప్రదేశాలైన లక్నవరం చెరువు,రామప్ప దేవాలయం,వరంగల్ కోట, వెయ్యి స్తంభాల గుడి,భద్రకాళి దేవాలయం,రాక్ గార్డెన్ మొదలైన ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో విద్యార్థిని, విద్యార్థులకు కాకతీయ సామ్రాజ్యం యొక్క విశిష్టతను,కాకతీయ సామ్రాజ్య వైభవాన్ని, కాకతీయులు నిర్మించిన ప్రసిద్ధమైన చెరువుల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,సహచర



ఉపాధ్యాయులు రమాదేవి, నాగమణి,పవన్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ కనెక్షన్లు నిలిపివేతపై నేడు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

గృహాలకు మీటర్లు మంజూరు చేయకపోవడంపై ఆందోళన

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కార్తీక్ రెడ్డి

**శంషాబాద్. జనవరి 4. నీలగిరి వార్తా ప్రతినిధి.**

శంషాబాద్ లో కొత్తగా కట్టిన ఇళ్లకు గత 6 నెలలుగా కరెంట్ కనెక్షన్/ కొత్త మీటర్స్ మంజూరు చేయకపోవడం పట్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి టిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు . గత ఆరు నెలలుగా శంషాబాద్లో నూతన విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం లేదని దీనిపై అధికారులను పలుసార్లు విన్నవించిన సరియైన సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తీర్చడంలో ప్రభుత్వం. అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోణమొల్ల శ్రీనివాస్ తెలియచేయడం జరిగింది, ప్రజలకు ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు ప్రభుత్వం చేయకూడదు అని దీని పైన ప్రభుత్వం వారు సంబంధిత అధికారులకు మీటర్స్ ఇయ్యవలసిందిగా ఉత్తర్వులు ఇవ్వాలని అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోణమొల్ల శ్రీనివాస్. మాచర్ల శ్రీనివాస్. చిన్నగండు రాజేందర్, రాచమల్ల జయసింహ, పరంధాములు, రమేష్, పవిత్ర సాగర్, హన్మంతు ముదిరాజ్, గుంటి చరణ్, శేఖర్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా సవరణ పొడిగించాలి

**యాదాద్రి భువనగిరి జనవరి 04 నీలగిరి వార్తా ప్రతినిధి**

మున్సిపల్ ఓటర్ల సవరణ మరో 3 రోజులు పొడిగించాలని ప్రజల కోరిక.గురువారం 1వ తేదీన మున్సిపల్ కమీషనర్లు మున్సిపల్ ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేసారు. ఓటర్లు ఓటర్ లిస్ట్ లో ఉందా లేదో చూసుకొని 4 వ తేదీ లోపు అభ్యంతరాలు స్వీకరించి నారు. కానీ ఇట్టి విషయం మాకు తెల్వదని ప్రజలు భావిస్తున్నారు. పట్టణం లోని ప్రజలందరూ మున్సిపల్ ఆఫీస్ కు పోయి చూసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని, అభ్యంతరాలను బూత్ స్థాయిలో బి ఎల్ ఓ ను కేటాయించి అభ్యంతరాలను స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇది మరో 3 రోజులు పొడిగించి మా అభ్యంతరాలు తీసుకోవాలని అంటున్నారు.

## శంకర్పల్లి తాళం వేసిన ఇంట్లో చోరీ

**రంగారెడ్డి జిల్లా నీలగిరి వార్తా ప్రతినిధి.జనవరి 5**

శంకర్పల్లి న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి తేదీ 04/01/2026 నాడు వచ్చిన ఫిర్యాదు ప్రకారం... పట్టణంలోని నారాయణ స్కూల్ వద్ద నివాసం ఉన్నటువంటి ఇంటి యజమాని అయిన రవి తన కుటుంబంతో కలిసి తేదీ 02/01/2026 నాడు సాయంత్రం 4 గ్రావీ సమయంలో ఇంటికి తాళం వేసి, స్టేషన్ గొల్లగూడ లోని తన బంధువులు ఇంటికీ వెళ్లారు. మరల ఈరోజు 04/01/2026 నాడు మధ్యాహ్నం అందాజ 2గ్రావీ సమయంలో ఇంటికి వచ్చి చూడగా.. ఇంట్లోని బీరువాలో ఉన్న 1/2 tuls gold ring, 5 tulas silver పట్టీలు, 20,000/- రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినారు.






# వరల్డ్‌కప్ విజేతకు షాక్.. ఆస్ట్రేలియా క్రికెటర్‌కు కెప్టెన్సీ..!

భారత జట్టు వన్డే ప్రపంచకప్ విజయంలో కీలకమైన దీప్తి శర్మ(ణవవజ్ూఅ ూ్ఘుతీమ్ఘు)కు యూపీ వారియర్స్ పెద్ద షాకిచ్చింది. మహిళల ప్రీమియర్ నాలుగో సీజన్ కోసం ఆమెను కాదని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మేగ్ లానింగ్(వీవస్త్ర ూఖఅఅఅస్త్ర)కు కెప్టెన్సీ అప్పగించింది. ఆదివారం ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా యూపీ ఫ్రాంచైజీ వెల్లడించింది. మూడు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌ను నడిపించిన లానింగ్.. ఈసారి తమ జట్టు టైటిల్ కలను సాకారం చేస్తుందని యూపీ వారియర్స్ యాజమాన్యం భావిస్తోంది. 'కెప్టెన్‌గా కంటే సుదీర్ఘ అనుభవం, స్పష్టత, ప్రశాంత వంటి చాలా ప్రత్యేక లక్షణాలు లానింగ్‌లో ఉన్నాయి. ఆటను అర్థం చేసుకునే సామర్థ్యం, ఒత్తిడిని అధిగమించే తీరు, జట్టు సభ్యులతో ఆమె కలిసిపోయే తీరు.. అన్నీ లానింగ్‌ను యూపీ వారియర్స్‌కు మంచి కెప్టెన్‌గా చేస్తాయి' అని హెడ్‌కోచ్ అభిషేక్ నాయర్ పేర్కొన్నాడు. డబ్ల్యూపీఎల్‌లో ఒక్కసారి కూడా ఫైనల్ చేరని యూపీ వారియర్స్ ఈసారి ట్రోఫీపై కన్నేసింది. ఇటీవలే ముగిసిన వేలంలో దీప్తి శర్మను రూ.3.2 కోట్లకు తిరిగి సొంతం చేసుకుంది. దాంతో.. ఈసారి టీమిండియా ఆల్‌రౌండర్‌కే సారథ్యం అప్పగిస్తారనే వార్తలు వినిపించాయి. అలానే అనుభవజ్ఞురాలైన మేగ్ లానింగ్‌ను వేలంలో రూ.1.9 కోట్లకు తీసుకుంది. దాంతో, వీరిద్దరిలో ఒకరు జట్టును నడిపిస్తారని అనుకున్నారంతా. అయితే.. ఈ మెగా టోర్నీలో లానింగ్ రికార్డును దృష్టిలో పెట్టుకొని కీలక బాధ్యతలు కట్టబెట్టింది. లానింగ్ 27 మ్యాచుల్లో 952 పరుగులు చేసింది. మూడో సీజన్‌లో అలీసా హేలీ గాయపడడంతో దీప్తి శర్మ కెప్టెన్‌గా వ్యవహరించింది.

# ఇంగ్లండ్ కోచ్ రేసులో దిగ్గజ క్రికెటర్.. అవకాశమిస్తే రఫ్ఫాడిస్తాడట..?

సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇంగ్లండ్ జట్టుకు కొత్త కోచ్‌ను చూసుకోవాల్సిన రోజులొచ్చేశాయి. అండర్సన్ –టెండూల్కర్ ట్రోఫీలో తడబాటు, యాషెస్ సిరీస్‌లో ఆ జట్టు చెత్త ఆటను చూశాక.. బ్రెండన్ మెక్‌కల్లఎస్థానంలో కొత్తవారికి బాధ్యతలు ఇవ్వాలనే డిమాండ్స్ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కోచ్ రవి శాస్త్రిఅయితేనే మంచిదని ఆ దేశ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అభిప్రాయపడగా.. మాజీ కెప్టెన్ మాత్రం అలెస్టర్ కుక్ రేసులో ఉన్నాడని అంటున్నాడు.యాషెస్ సిరీస్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఇంగ్లండ్ చేజేతులా సిరీస్ సమర్పించుకుంది. హ్యాట్రిక్ ఓటములతో లొంగిపోయిన బెన్ స్టోక్స్ ఎట్టకేలకు మెల్‌బోర్న్‌లో విజయంతో మురిసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. దాంతో.. వెంటనే బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను తప్పించాలని మాజీ ఆటగాళ్లు అంటున్నారు. తాజాగా ఆ జట్టు మాజీ కెప్టెన్ మైఖేల్ ఆర్థర్టన్ ది టైమ్స్ కథనంలో ఇంగ్లండ్ టెస్టు జట్టుకు కొత్త కోచ్ అవసరాన్ని నొక్కి చెప్పాడు. మెక్‌కల్లమ్ వారసుడిగా అలెస్టర్ కుక్ మంచి ఎంపిక అని అతడు పేర్కొన్నాడు. 'ఇదే విషయమై కుక్‌ను సంప్రదించగా అతడు నేను సిద్ధమే అని అంటున్నాడు. నేను ఏమీ చెప్పలేను. అయితే.. ఆర్థర్టన్ 800 పదాల అర్టికల్‌లో 600 పదాలే పూర్తి చేశాడు. ఇంకా 200 పదాలున్నాయి. ఇప్పటివరకైతే ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు నన్ను సంప్రదించలేదు. ఒకవేళ నన్ను కోచ్‌గా ఎంపిక చేస్తే రఫ్ఫాడిస్తా. కచ్చితంగా ఫలితాలు చూపిస్తాను' అని కుక్ వెల్లడించాడు. ఇంగ్లండ్ దిగ్గజ ఆటగాళ్లలో ఒకడైన కుక్. 161 మ్యాచుల్లో 33 శతకాలు బాదాడు. క్రికెట్‌కు విశేష సేవలందించిన అతడికి 2019లో నైట్‌హుడ్ గౌరవం దక్కింది. శాస్త్రి ఎందుకంటే..?ఒకప్పుడు 'బజ్ బాట'తో ప్రత్యర్థులను బెంబేలెత్తించిన ఇంగ్లండ్ యాషెస్ సిరీస్‌లో చతికిలపడింది. మళ్లీ ఇంగ్లండ్ గాడీలో పడాలంటే అది రవి శాస్త్రి వల్లే అవుతోందనిమాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అంటున్నాడు. 'ఆస్ట్రేలియాను ఆస్ట్రేలియాలో ఓడించడం అతడికి తెలుసు. మానసికంగా, శారీరకంగా, వ్యూహాత్మకంగా ఆసీస్ ఆటగాళ్ల బలహీనతలను అతడు అనుకూలంగా మలచుకోగల సమర్థుడు. అందుకే.. బ్రెండన్ మెక్‌కల్లమ్ వెళ్లిపోయాక ఇంగ్లండ్ తదుపరి కోచ్‌గా రవిశాస్త్రి ఎంపికవ్వాలి. అతడైతేనే జట్టును మళ్లీ గెలుపు తోవ తొక్కిస్తాడు' అని పనేసర్ తన అభిప్రాయం వ్యక్తం చేశాడు.



# కళ్లు తెరిచిన ఆస్ట్రేలియా దిగ్గజం.. ఇది కలా? నిజమా..?

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామిన్ మార్టిన్ కళ్లు తెరిచాడు. కొన్ని రోజులుగా కోమాలో ఉన్న అతడు ఆదివారం స్పృహలోకి వచ్చాడు. కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నాడు కూడా. దాంతో, ఇది కలా? నిజమా? అని డాక్టర్లు సైతం ఆశ్చర్యపోతున్నారు. కోమా నుంచి కోలుకున్న మార్టిన్ ఆరోగ్యం రోజురోజుకు మెరుగవుతోందని వైద్యులు తెలిపారు. త్వరలోనే అతడిని ఐసీయూ నుంచి వేరే వార్డుకు తరలిస్తామని చెప్పారు.ఒకప్పుడు విధ్వంసక ఆటగాడైన డామిన్ మార్టిన్ మెనింజిటైటిస్ జబ్బుతో బాధపడుతున్నాడు. 54 ఏళ్ల వయసున్న మార్టిన్ డిసెంబర్ 26న తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో, కుటుంబసభ్యులు అతడిని వెంటనే బ్రిస్బేన్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ మార్టిన్ అరోగ్యం మరింత క్షణించడంతో ఐసీయూలో చికిత్స అందించారు. అతడు కోమాలోకి వెళ్లడంతో ఇక కోలుకోవడం కలే అనకున్నారంతా. కానీ, అనూహ్యంగా మార్టిన్ వారంలో రోజుల తర్వాత కళ్లు తెరిచాడు. మనుషులను గుర్తుపడుతూ.. మాట్లాడుతున్నాడు కూడా. అతడు వైద్యానికి వేగంగా స్పందిస్తున్నాడు అని వైద్యులు వెల్లడించారు.



# వరల్డ్‌కప్ ఆడుతాం.. కానీ, మా జట్టును భారత్‌కు పంపించం..!

భారత్, బంగ్లాదేశ్ మధ్య దౌత్య సంబంధాలే కాదు క్రికెట్ సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి. హిందువుల హత్యలను నిరసిస్తూ ఐపీఎల్ నుంచి బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను బీసీసీఐ తప్పించడాన్ని ఆ దేశ బోర్డు సీరియస్‌గా తీసుకుంది. ఫిబ్రవరిలో జరుగబోయే ప్రపంచకప్ కోసం స్క్వాడ్‌ను ప్రకటించిన బంగ్లా క్రికెట్ బోర్డు కీలక ప్రకటన చేసింది. వరల్డ్‌కప్ ఆడేందుకు తమ జట్టును ఇండియాకు పంపమని ఐసీసీకి ఈ-మెయిల్ చేసింది.పొట్టి ప్రపంచకప్ సమీపిస్తున్న బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆదివారం సమావేశమైన బంగ్లా బోర్డు సభ్యులు ముస్తాఫిజుర్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడానికి ప్రతిచర్యగా కీలక ప్రకటన చేశారు. మెగా టోర్నీకి లిటన్ దాస్ సారథిగా 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసిన తర్వాత.. భద్రతా కారణాలతో భారత్‌కు తమ జట్టును పంపమని బోర్డు వెల్లడించింది. 'భద్రతా కారణాల రీత్యా మా జట్టును ప్రపం చకప్ కోసం భారత్‌కు పంపించడం సాధ్యం కాదు. బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. బీసీసీఐ నిర్ణయానికి కౌంటర్‌గా మేము ఈ తీర్మానం చేశాం. మా జట్టు మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించండి' అని బంగ్లా క్రికెట్ బోర్డు ఆదివారం ఐసీసీకి పంపిన ఈ-మెయిల్‌లో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్ మైదానంలో బంగ్లాదేశ్, వెస్టిండీస్ తలపడాలి. కానీ, ఇరుదేశాల బోర్డులు తమ ప్రభుత్వం మాటకే కట్టుబడి ఉన్నందున బంగ్లాదేశ్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహిస్తారా? లేదా? రాజీకి వస్తారా? అనేది తెలియాల్సి ఉంది. బంగ్లాదేశ్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : లిటన్ కుమార్ దాస్(కెప్టెన్), మొహమ్మద్ సైఫ్ హెుసేన్(వైస్ కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హెుసేన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హెుసేన్, కాజీ నురుల్, మహేది హసన్, రిషద్ హెుసేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తంజిమ్ హసన్, తస్కిన్ అహ్మద్, షైఫుద్దీన్, షోరిఫుల్ ఇస్లాం.




# బ్రూక్, రూట్ అర్ధ శతకాలు.. తొలిరోజు ఇంగ్లండ్‌దే ఆధిపత్యం..!

మెల్‌బోర్న్ టెస్టులో విజయంతో యాషెస్ సిరీస్‌లో బోణీ కొట్టిన ఇంగ్లండ్ సిడ్నీలోనూ జోరు చూపించింది. సిరీస్‌లో మొట్టమొదటిసారి ఆ జట్టు బ్యాటర్లు క్రీజులో నిలబడి తొలి రోజే ఆలౌట్ గండాన్ని అధిగమించారు. ఓపెనర్లు విఫలమైనా.. హ్యారీ బ్రూక్(78 నాటౌట్), జో రూట్(72 నాటౌట్)లు ఆస్ట్రేలియా బౌలర్లను ధీటుగా ఎదర్కొంటూ అర్ధ శతకాలు బాదారు. ఫలితంగా.. తొలిరోజు ఆట ముగిసే సరికి ఇంగ్లండ్ 3 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది.సిడ్నీ టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ తొలి రోజు ఆధిపత్యం చెలాయించింది. వెలుతురు లేమి కారణంగా 45 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైనా పర్యాటక జట్టు మిడిలార్డర్ బ్యాటర్లు క్రీజునంటుకుపోయారు. ఓపెనర్లు బెన్ డకెట్(27), జాక్ క్రాలే(16)లు శుభారంభమిచ్చినా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. కాసేపటికే బొలాండ్ ఓవర్లో జాకబ్ బెథెల్(10) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన జో రూట్(72 నాటౌట్), హ్యారీ బ్రూక్(78 నాటౌట్)లు ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు.




# భారత వన్డే జట్టులోకి సిరాజ్ పునరాగమనం

వన్డేల్లోకి హైదరాబాదీ పేసర్ కివీస్‌తో సిరీస్‌కు ఎంపిక కెప్టెన్‌గా గిల్, అయ్యర్‌కు చోటు సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్.. భారత వన్డే జట్టులోకి పునరాగమనం చేశాడు. స్వదేశం వేదికగా న్యూజిలాండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ శనివారం జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన ఈ జట్టులో హైదరాబాదీ సిరాజ్ చోటు దక్కించుకున్నాడు. గత కొంత కాలంగా టెస్టు బౌలర్‌గా కొనసాగుతున్న సిరాజ్‌ను సెలెక్టర్లు వన్డేలకు ఎంపిక చేశారు. ఇటీవల దక్షణాఫ్రికాతో సిరీస్‌కు సిరాజ్‌ను పక్కకు పెట్టిన సెలెక్టర్లు టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు బదులుగా జట్టులోకి తీసుకున్నారు.దీంతో బుమ్రా గైర్హాజరీలో పేస్ దళానికి హైదరాబాద్ స్పీడ్‌స్టర్ నాయకత్వం వహించనున్నాడు. సిరాజ్ రీఎంట్రీకి తోడు సెలెక్టర్లు గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయితే విజయ్ హజారే టోర్నీలో ఫామ్ నిరూపించుకోవడంతో పాటు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) నుంచి ఫిట్‌నెన్ క్లియరెన్స్ అనుసరించి అయ్యర్ ఆడటం ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. గాయంతో సఫారీల సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి రాగా, విజయ్ హజారేలో రాణిస్తున్న వికెట్‌కీపర్ రిషబ్ పంత్ చోటు నిలబెట్టుకున్నాడు.గిల్ గైర్హాజరీలో సఫారీలతో సిరీస్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ కివీస్‌తో సిరీస్‌లో కీపర్‌గా కొనసాగనున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు నిరాశే ఎదురైంది. స్వదేశం వేదికగా త్వరలో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని హార్దిక్‌ను సెలెక్టర్లు పక్కన పెట్టారు. దీనికి తోడు మ్యాచ్‌లో పది ఓవర్లు వేసేందుకు బీసీసీఐ సీవోఈ నుంచి హార్దిక్‌కు అనుమతి లభించలేదు. పొట్టి ప్రపంచకప్ టోర్నీకి ముందు రిస్క్ తీసుకోవద్దనుకుంటున్న మేనేజ్‌మెంట్ అందుకు అనుగుణంగా పాండ్యాను పరిగణనలోకి తీసుకోలేదు.గైక్వాడ్‌కు నిరాశ:సఫారీలతో వన్డే సిరీస్‌లో సెంచరీతో రాణించిన యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌కు సెలెక్టర్ల నుంచి నిరాశే ఎదురైంది. రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో కోహ్లీ జతగా వన్డేల్లో రుతురాజ్ తొలి సెంచరీతో ఆకట్టుకున్నాడు. మరోవైపు గిల్, అయ్యర్ రాకతో తిలక్‌వర్మ, ధృవ్ జురెల్ తమ స్థానాలను కోల్పోవాల్సి వచ్చింది. తొలి ప్రాధాన్య కీపర్‌గా రాహుల్‌ను తీసుకున్న సెలెక్టర్లు దేశవాళీలో నిలకడగా ఆడుతున్న రిషబ్ పంత్‌కు రెండో కీపర్‌గా అవకాశమిచ్చారు.బుమ్రా లేని వేళ పేస్ బాధ్యతలను సిరాజ్, హర్షిత్ రానా, అర్ష్‌దీప్‌సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ పంచుకోనున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్‌రెడ్డి కొనసాగనుండగా, స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ వ్యవహరించనున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇదిలా ఉంటే ఒకే ఫార్మాట్ ఆడుతున్న రొకో ద్వయం రోహిత్, కోహ్లీని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశముంది.

# వర్క్ ఫ్రమ్ హెూమ్ కష్టాలు.. సుఖాలు : ఆసక్తికరంగా త్రిగుణ్ కొత్త సినిమా టీజర్



విలక్షణమైన పాత్రలతో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నటుడు త్రిగుణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హెూమ్'. మధుదీప్ చెలికాని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేసింది. త్రిగుణ్ సరసన పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటించగా, ప్రముఖ నటుడు అనీష్ కురువిల్లా ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అరవింద్ మండెం ఈ చిత్రాన్ని నిర్మించారు. జ.ఎ.నా.చీ బాబ్జీ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. టీజర్ లాంచ్ కార్యక్రమంలో హీరో త్రిగుణ్ మాట్లాడుతూ సినిమాపై తనకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకకి విచ్చేసిన అతిథులు అందరికీ నమస్కారం. గత కొన్ని రోజులుగా చిన్న సినిమాలన్నీ అద్భుతంగా ఆడుతున్నాయి .అందరికి ఒక హెూప్ వచ్చింది. సినిమాలు చూడడం థియేటర్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. బాబ్జి గారికి థాంక్యూ తక్కువ టికెట్ ధరల్లో పెడితే ఆడియన్స్ అందరూ వచ్చి చూస్తారని భావిస్తున్నాను. మోడరన్ లైఫ్, పాత పద్ధతిలో ఉన్న వ్యవసాయాన్ని ఎలా కలపొచ్చు అనేది ఈ సినిమాల్లో చాలా ఇంట్రెస్టింగ్ గా చూపించారు. చాలా ముఖ్యమైన విషయాలు ఇందులో చెప్పాం. మనమందరం కూడా వ్యవసాయం నుంచే వచ్చాము. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే అన్ని తరాలు కూడా వ్యవసాయం నుంచే వచ్చాయి. వ్యవసాయం గురించి ఇంపార్టెంట్ విషయాలు మాట్లాడుతూనే సినిమా చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ. త్వరలోనే రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తాం. తప్పకుండా ఈ సినిమాని మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. డైరెక్టర్ మధుదీప్ మాట్లాడుతూ అందరికి నమస్కారం. నేను ఈ ఇండస్ట్రీలో ఉండడానికి కారణం చంటి గారు. ఆయన లేకపోతే ఈ జర్నీ ఇంత స్మూత్ గా జరిగేది కాదు. ఈ వేడుకకు విచ్చేసిన అతిథులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. చినప్పుడు విన్న ఒక మాట నా మనసులో బలంగా ముద్రపడిపోయింది. వ్యవసాయ భూమి ఎందుకు అమ్ముకోవాల్సి వస్తుందంటే.. వ్యవసాయం చేసే విధానంలో మార్పు రావాలి.. ఈ ఆలోచనతో చేసిన కథ. ఇది చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి టాప్ టెక్నీషియన్స్ పనిచేశారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ హత్తుకునేలా వుంటుంది. హీరో త్రిగుణ్ గారితో వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది మాది. 5 ఏళ్ల జర్నీ. మొదటి రోజు ఎలా ఉన్నామో ఇప్పుడు అలానే ఉన్నాము. బాబ్జి గారు చాలా మంచి మనిషి. ఈ సినిమా చూసిన తర్వాత కచ్చితంగా వ్యవసాయం మీద చాలా ఒక అభిప్రాయం లో చాలా మంచి మార్పు వస్తుంది అని నమ్మకం ఉంది. అగ్రికల్చర్ ని మనం ఏదో రకంగా సపోర్ట్ చేయాలి. చదువుకున్న టెక్నాలజీని ఉపయోగించి వాళ్ళందరికీ వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళగళ్తే మన దేశం కూడా అగ్రస్థానంలో ఉంటుంది. చాలా మంచి కాన్సెప్ట్ తీసుకున్నారు. కచ్చితంగా సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. టీజర్ చుసిన తర్వాత చాలా అనందంగా అనిపించింది. ఇలాంటి పాయింట్ తో పదేళ్ళ క్రితం ఓ కథని మేము అనుకున్నాం కానీ కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ఆ తరహ అంశాన్ని చాలా అద్భుతంగాచూపించారు. ఈ సినిమాలో చేసిన చాలామంది నాకు తెలుసు. సాఫ్ట్వేర్ నుంచి సినిమాల్లోకి చాలా మంది వస్తున్నారు. ఇది శుభ పరిణామం. సినిమా టీజర్ చాలా బావుంది. త్రిగుణ్ కు మరో విజయం వస్తుందని నమ్మకం ఉంది. డైరెక్టర్ గారు మంచి స్క్రిప్ట్ తో పాటు నటీనటులని ఎంపిక చేసుకున్నారు . సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. బివిస్ రవి మాట్లాడుతూ.. టీజర్ చూస్తున్నప్పుడు ఇందులో కథ ఉందని అనిపించింది. టీజర్ లో కథ చెప్పిన సినిమాలు హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా అద్భుతమైన విజయాన్ని అందుకుంటుంది అని నమ్మకం ఉంది. ఈ సినిమాలో వ్యవసాయం గురించి మిల్లెట్స్ గురించి డిస్కస్ చేసినట్టుగా టీజర్ చూస్తే అనిపిస్తుంది. ప్రధాని మోడీ గారు కూడా మిల్లెట్స్ గురించి మాట్లాడారు. త్రిగుణ్ చాలా అద్భుతమైన పెర్ఫార్మర్. చాలా మంచి సినిమాలు చేస్తున్నాడు. ఈషాతో మంచి హిట్ కొట్టాడు. అరవింద్ మధు చాలా పాషన్ తో ఈ సినిమా చేశారు. తప్పకుండా ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది. నటీనటులు: త్రిగుణ్, పాయల్ రాధాకృష్ణ ఒ అనీష్ కురువిల్లా, శివాజీరాజా, హర్ష వర్ధన్, సత్య కృష్ణన్, హర్ష చెముడు, నెల్లూరు సుదర్శన్, సివిఎల్ నర్సింహారావు, గుండు సుదర్శన్, వేణు యెల్దండి, సప్తగిరి, గిరిధర్, సరయు, సత్తిపండు.

## సత్య 'జెట్లీ' గ్లింప్స్ రిలీజ్.. ఈ సారి కామెడీ మామూలుగా ఉండదు!




'మత్తు వదలరా' సినిమాతో టాలీవుడ్‌లో ఒక కొత్త తరహా కామెడీని పరిచయం చేసిన కాంబో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కమెడియన్ సత్య హీరోగా యువ దర్శకుడు రితేష్ రానా రూపొందిస్తున్న సరికొత్త చిత్రం 'జెట్లీ'. ప్రస్తుతం షూటింగ్ రుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'మేడిపండు చూడ మేలిమై యుండును..' అనే వేమన పద్యంతో ఈ గ్లింప్స్ ప్రారంభం అయ్యింది. ఒక ఫ్లైట్ హైజాక్ నేపథ్యంలో సాగే ఈ కామెడీ సన్నివేశాలు గ్లింప్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా వెన్నెల కిషోర్, సత్య మధ్య వచ్చే సంభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తున్నాయి. "నువ్వు ఏ టైర్ హీరోవి?" అని వెన్నెల కిషోర్ వేసిన ప్రశ్నకు, సత్య తనదైన శైలిలో "నేను జనరల్ కంపార్ట్‌మెంట్ హీరోని" అంటూ సమాధానం ఇవ్వడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. సత్య, రియా సింఘా, వెన్నెల కిషోర్, అజయ్ ఈ సినిమాలో పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందని నిర్మాత చెర్రీ తెలిపారు. 'మత్తు వదలరా' సిరీస్ తర్వాత వస్తున్న ఈ సినిమా, ప్రేక్షకులకు మరోసారి నాన్-స్టాప్ వినోదాన్ని పంచుతుందని దర్శకుడు రితేష్ రానా ధీమా వ్యక్తం చేశారు. ఇక వేసవి కానుకగా 'జెట్లీ' థియేటర్లలో సందడి చేయనుంది.

## పార్టీలకు పర్యాయపదంగా మారిన ఓర్రీ.. సెలబ్రిటీ సర్కిల్స్‌లో ఎందుకంత క్రేజ్?

ఓర్రీ అలియాస్ ఓర్హాన్ అవ్రతమణి పేరు ఇప్పుడు బాలీవుడ్ పార్టీ కల్చర్‌కు సరికొత్త గుర్తింపుగా మారిపోయింది. స్టార్స్, గ్లామర్ భామలు, యంగ్ హీరోలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ఓర్రీ తప్పకుండా ఉంటాడన్న మాట వినిపిస్తోంది. సెలబ్రిటీ పార్టీల్లో అతడి హాజరు అంటే ఫన్, హడావిడి, అన్‌ఎక్స్‌పెక్టెడ్ మూమెంట్స్ ఉంటాయనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా ఉంది. ఓర్రీ కెరీర్ విషయానికి వస్తే.. రిలయన్స్ సంస్థలో జాబ్ చేస్తూనే, నైట్ పార్టీలతో మరో వైపు ఆదాయం సంపాదించడం అతడి ప్రత్యేకతగా చెప్పుకుంటారు. ఈవెంట్స్, ప్రైవేట్ పార్టీల్లో అతడి ప్రెజెన్స్‌కు భారీ డిమాండ్ ఉంది. ఒక్కో ఈవెంట్‌కు లక్షల రూపాయల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటాడన్న టాక్ చాలాకాలంగా నడుస్తోంది.ఉద్యోగం కంటే కూడా ఈవెంట్ల ద్వారానే ఎక్కువ సంపాదన ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. అసలు ఓర్రీకి ఇంత క్రేజ్ ఎందుకంటే.. అతడు ఉన్న చోట ఎప్పుడూ సరదా వాతావరణం ఉంటుంది. జనాలను ఆటపట్టించడం, సరదాగా టీజ్ చేయడం, కాస్త ఇర్రిటేట్ చేసినట్టే కనిపించినా చివరకు నవ్వులు పూయించడం అతడి స్టైల్. అందుకే పార్టీ క్రౌడ్స్ అతడిని తెగ ఇష్టపడతారనే మాట వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో అతడి ఫ్యాషన్ సెన్స్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఇక తాజాగా ఓ నైట్ పార్టీలో ఓర్రీ చేసిన పనికి అక్కడున్నవాళ్లంతా షాక్ అయినట్టు తెలుస్తోంది. సెల్ఫీల పేరుతో ఆడా, మగా తేడా లేకుండా అందరినీ హగ్ చేసుకుంటూ, కొందరికి స్వీట్ కిస్ ఇవ్వడంతో పార్టీలో చర్చనీయాంశంగా మారాడు.ఈ ఘటనలో తెలుగు నటుడు హర్షవర్ధన్ రాణే, నటి మౌని రాయ్ వంటి సెలబ్రిటీలు కూడా ఉన్నారట. కొందరికి ఇది ఫన్‌గా అనిపించగా, మరికొందరికి మాత్రం అనూహ్యంగా అనిపించిందని సమాచారం. ఇదిలా ఉండగా, ఓర్రీ త్వరలో నటుడిగా మారబోతున్నాడనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే ఇప్పట్లో అతడు పూర్తిగా ఇన్‌ఫ్లూయెన్సర్ కెరీర్‌పైనే ఫోకస్ పెట్టాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో నటనలోకి వస్తే హీరోగా కాకుండా, తనకు సెట్ అయ్యే క్యారెక్టర్ లేదా కామెడీ రోల్స్‌తో ఎంట్రీ ఇవ్వవచ్చని టాక్. మొత్తానికి, ఓర్రీ పేరు ఇప్పుడు సినిమాల కంటే పార్టీల్లోనే ఎక్కువగా వినిపిస్తోంది. సెలబ్రిటీ కల్చర్‌లో అతడు సృష్టిస్తున్న హడావిడి చూసి, రాబోయే రోజుల్లో అతడి క్రేజ్ ఇంకెంతవరకు వెళ్తుందో చూడాలని ఇండస్ట్రీ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



## మళ్ళీ థియేటర్లలోకి అజిత్ ఆల్ టైం బ్లాక్ బస్టర్..




జనవరి 23న 'మంకత్తా' తమిళ స్టార్ నటుడు అజిత్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మంకత్తా' ఈ సినిమా విడుదలైన సమయంలో బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇప్పుడు అజిత్ అభిమానులకు ఒక భారీ కిక్ కబురు అందిస్తూ, ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. అజిత్ 50వ చిత్రంగా వచ్చిన 'మంకత్తా' కోలీవుడ్‌లో ఒక కల్ట్ క్లాసిక్‌గా నిలిచిపోయిన విషయం తెలిసిందే. దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన ఈ హై-స్టేక్ యాక్షన్ థ్రిల్లర్‌లో అజిత్ నటన, గెటప్ మరియు నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టరైజేషన్ అభిమానులకు పూనకాలు తెప్పించాయి. అయితే ఈ సినిమాను మళ్ళీ థియేటర్‌లలో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను జనవరి 23న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. అజిత్‌తో పాటు అర్జున్ సర్జా, త్రిష, రాయ్ లక్ష్మి, అంజలి, ఆండ్రియా వంటి భారీ తారాగణం ఈ సినిమాలో నటించారు.

## నేడే మెగా బ్లాస్ట్.. సాయంత్రం 4:05 గంటలకు 'మన శంకర వరప్రసాద్ గారు' ట్రైలర్

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి బిగ్ అప్‌డేట్ వచ్చేసింది. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా ట్రైలర్ విడుదల సమయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ఖరారు చేసింది. ఈరోజు సాయంత్రం 4:05 గంటలకు సోషల్‌మీడియా వేదికగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు తిరుపతిలోని సినీప్లెక్స్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ సినిమా గ్రాండ్ లాంచ్ ఈవెంట్ ప్రారంభం కానుంది. శశిరేఖగా నయనతార, శంకర వరప్రసాద్‌గా చిరంజీవి కలిసి సందడి చేయనున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ ఒక కీలక పాత్రలో మెరవనుండటం విశేషం. అనిల్ రావిపూడి మార్క్ కామెడీ, భీమ్స్ సిసిరోలియో అదిరిపోయే సంగీతం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.




## పొలిటికల్ డ్రామా 'పరాశక్తి' ట్రైలర్ వచ్చేసింది.. విద్యార్థి నాయకుడిగా శివకార్తికేయన్ నటనకు అరుపులే..!

వైవిధ్యమైన కథలను ఎంచుకొనే శివకార్తికేయన్ హీరోగా నటించిన పొలిటికల్ డ్రామా 'పరాశక్తి' ట్రైలర్ వచ్చేసింది. దేశభాషగా హిందీని వ్యతిరేకిస్తూ ఉమ్మడి మద్రాస్‌లో జరిగిన ఉద్యమం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్‌ను ఆదివారం విడుదల చేశారు. హిందీని దేశ భాషగా ప్రకటించడం, అన్ని రాష్ట్రాలపై హిందీని రుద్దడాన్ని వ్యతిరేకిస్తూ 1960లో తమిళ నాడులో చెలరేగిన ఆందోళనల్లో విద్యార్థి నాయకుడు 'చెజియాన్' పాత్రలో శివకార్తికేయన్ కనిపించారు. తమ ప్రాంత ఉనికిని, తమిళ భాష ప్రత్యేకతను కాపాడుకునేందుకు జరిగిన పోరాటంలో ధ్యార్థి నాయకుడ శివకార్తికేయన్ పోరాటం సాగించిన తీరు.. అధికారి తిరునాడన్ రవిమోహన్‌తో శివ కార్తికేయన్ తలపడే సన్నివేశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. ఇక ఈ సినిమాతో తమిళంలో ఎంట్రీ ఇస్తున్న శ్రీలీల రేడియో అనౌన్సర్ 'రత్నమాల' పాత్రను పోషించింది. అప్పటికాలానికి తగ్గట్టుగా అందాలా భామ చీరకట్టుతో తళుక్కుమంది. ఉద్యమ నేపథ్యంతో వస్తున్న సినిమాపై హైప్ పెంచేసింది. ఈ సినిమాకు 'ఆకాశమే హద్దురా' చిత్రంతో హిట్ కొట్టిన సుధా కొంగర దర్శకత్వం వహించగా, నిర్మాత ఆకాశ్ భాస్కరన్ కాగా జీవీ. ప్రకాశ్ కుమార్ సంగీత దర్శకత్వం వహించాడు. జనవరి 10వ తేదీని పరాశక్తి మూవీ థియేటర్లలో విడుదల కానుంది.




